## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:83 | volume::1, Issue:83 | బుధవారం 22 అక్టోబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


# శాంతిభద్రతల పరిరక్షణలో

## తెలంగాణ పోలీసులు దేశానికి ఆదర్శం

- పోలీసు సంక్షేమానికి అత్యధిక పరిహారం...
- 16 వేల మంది కొత్త నియామకాలు పూర్తి...
- పోలీసు అమరవీరుల దినం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పిలుపు...

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా



గోషామహల్‌లో రాష్ట్ర పోలీసు శాఖ నిర్వహించిన పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్‌లో పాల్గొన్నారు. దేశ భద్రత కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు ఆయన శ్రద్ధాంజలి ఘటించారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వామపక్ష తీవ్రవాద భావజాల ఉద్యమాల్లో ఉన్న అజ్ఞాత నాయకులు హింసను విడిచిపెట్టి, సాధారణ జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గట్టిగా పిలుపునిచ్చారు. చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే ఫ్రెండ్లీ పోలీసింగ్ తప్ప, చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదని ఆయన స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు దేశానికి ఆదర్శంగా నిలిచారని అభినందించిన ముఖ్యమంత్రి, ఇదే పనితీరును కొనసాగిస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ,



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "పోలీస్ అంటే సమాజానికి ఒక నమ్మకం, భరోసా" అని పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగం అనేది కత్తి మీద సాము వంటిదని, ప్రతి క్షణం పరీక్షే, ప్రతి దినం పోరాటమేనని ఆయన వివరించారు. నేరాల అదుపు, విచారణ, ట్రాఫిక్ నియంత్రణ, గస్తీ, బందోబస్తు, వీఐపీల రక్షణ వంటి సవాలక్ష బాధ్యతలతో విరామం లేకుండా పోలీసులు పని చేస్తూ, పౌరులు ప్రశాంతంగా జీవించేందుకు తమ జీవితాలను త్యాగం చేస్తున్నారని అన్నారు. మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదని, సమాజ శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ఆయన ఇటీవల నిజామాబాద్‌లో విధి నిర్వహణలో వీరమరణం పొందిన సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం వంటి సాయాన్ని మంజూరు చేస్తున్నామని ప్రకటించారు.

# శ్రీరాముడే స్ఫూర్తిగా 'ఆపరేషన్ సింధూర్'



న్యూఢిల్లీ : దీపావళి పండుగ సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ ఓ లేఖ రాశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని, కొన్ని నెలల క్రితం చేపట్టిన లిలి'ఆపరేషన్ సింధూర్'లిలికు శ్రీరాముడే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నామని ఆయన తెలిపారు. "అయోధ్యలో రామాలయ నిర్మాణం తర్వాత ఇది రెండో దీపావళి. ధర్మాన్ని కాపాడాలని శ్రీరాముడు మనకు బోధిస్తాడు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తాడు. మనం చేపట్టిన ఆపరేషన్ సింధూరే ఇందుకు ఉదాహరణ. ఈ దీపావళికి మరో ముఖ్యమైన ప్రత్యేకత ఉంది. మావోయిస్టుల నుంచి విముక్తి పొందిన అనేక జిల్లాలతోపాటు మారుమూల ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు నిండాయి. మన దేశ రాజ్యాంగంపై విశ్వాసంతో అనేక మంది హింసా మార్గాన్ని విడిచిపెట్టి జన జీవన స్రవంతిలోకి వస్తున్నారు. దేశానికి ఇది ఒక గొప్ప విజయం" అని మోదీ తన లేఖలో రాశారు.

# దీపావళి ప్రభావంతో ఢిల్లీలో ప్రమాదకర స్థాయికి చేరిన వాయు కాలుష్యం

- పౌరులకు అనారోగ్య సమస్యలు...



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకు ఆందోళనకర స్థాయికి పడిపోతున్నది, ముఖ్యంగా దీపావళి వేడుకల అనంతర పరిణామంగా ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. పండుగ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున పటాకులు కాల్చడం, పొరుగు రాష్ట్రాల్లో వ్యవసాయ వ్యర్థాలను దహనం చేయడంతో పాటు నిర్మాణ వ్యర్థాలు కూడా తోడై దేశ రాజధానిని దట్టమైన పొగ, కాలుష్యంతో నింపేశాయి. మంగళవారం ఉదయం 7 గంటల సమయానికి గాలి నాణ్యత సూచీ 347 పాయింట్లకు పెరగడంతో, ఢిల్లీ గాలి నాణ్యత 'వెరీ పూర్' కేటగిరిలో కొనసాగుతున్నట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెల్లడించింది.

మిగితా 5లో...

# పోలీసుల త్యాగం అజరామరం




కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జాతీయ పోలీస్ సంస్మరణ దినం సందర్భంగా న్యూఢిల్లీలోని జాతీయ పోలీస్ స్మారక చిహ్నం (నేషనల్ పోలీస్ మెమోరియల్) వద్దకు వెళ్లి దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన వీర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్, పారామిలిటరీ బలగాల సిబ్బంది అందించిన అత్యున్నత సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. రక్షణ మంత్రిగా ఆయన చేసిన ఈ పర్యటన దేశ అంతర్గత భద్రతను పటిష్టం చేయడంలో పోలీసుల త్యాగాలను, నిబద్ధతను గుర్తించినట్లుగా నిలిచింది. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకునే ఈ సంస్మరణ దినం, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వేలాది మంది ధైర్యశాలులైన పోలీసు సిబ్బందికి నివాళులర్పించేందుకు ఒక ముఖ్యమైన రోజుగా పరిగణించబడుతుంది. పోలీస్, పారామిలిటరీ బలగాల పాత్రను వివరిస్తూ రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# ఆస్తి, డబ్బు కోసం తల్లి దారుణ హత్య



తెలంగాణలోని మెదక్ జిల్లాలో మానవ సంబంధాలను మంటగలిపే అత్యంత దారుణమైన నేరం వెలుగులోకి వచ్చింది. ఆస్తి, డబ్బుపై ఉన్న దురాశతో కన్న కూతురే తన తల్లిని దారుణంగా హత్య చేయించింది. ఈ హత్య వెనుక ఆస్తి వివాదాలు ప్రధాన కారణంగా ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటన సమాజంలో నైతిక విలువలు ఎంతగా దిగజారిపోయాయో తెలియజేస్తోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆస్తి వివాదం కారణంగా కుమార్తె తన తల్లిని హత్య చేయించడానికి కుట్ర పన్నింది. హత్య చేయించిన అనంతరం, నిందితురాలు అక్కడితో ఆగకుండా, తన తల్లి మృతదేహం నుంచి బంగారు కడియాలను తీసుకునేందుకు ఏకంగా ఆమె కాలును కూడా నరికినట్లు తెలుస్తోంది. డబ్బు, ఆస్తి పట్ల ఉన్న అంధమైన ఆశతో కుమార్తె చేసిన ఈ దారుణ చర్య అందరినీ విస్మయానికి గురిచేసింది. ఈ దారుణ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కూపీ లాగగా, కుమార్తె ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు లభించాయి. హత్యా పద్ధతి, ఆ తర్వాత కడియాల కోసం కాలు కోయడం వంటివి చూస్తే నిందితురాలి కర్కశత్వం ఎంతటిదో అర్థమవుతోంది. ప్రస్తుతం పోలీసులు ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఆస్తి కోసం సొంత తల్లిని హత్య చేయించడం, ఆపై కడియాల కోసం ఇలాంటి దారుణానికి పాల్పడటం అనేది మానవత్వం మంటగలిసిన ఘటనగా నిలుస్తోంది. ఇలాంటి సంఘటనలు ప్రస్తుత రోజుల్లో కుటుంబ విలువలు, మానవ సంబంధాలకు విలువ లేకుండా పోతున్నాయనడానికి నిదర్శనంగా మారాయి. పోలీసులు త్వరలో ఈ కేసు వివరాలను పూర్తిగా మీడియాకు వెల్లడించే అవకాశం ఉంది.

# బీఆర్ఎస్ స్టార్ ప్రచారకుల జాబితా విడుదల

- కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు సహా 40 మంది పేర్లతో జాబితా ఆమోదం....



హైదరాబాద్ : తెలంగాణలోని జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల ప్రచారం కోసం బీఆర్ఎస్ పార్టీ తమ స్టార్ ప్రచారకుల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో మొత్తం 40 మంది నాయకులకు స్థానం కల్పించారు. బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ చేసిన ప్రతిపాదన మేరకు రూపొందించిన ఈ జాబితాకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆమోదం తెలిపారు. ఈ 40 మంది నాయకుల ప్రచారం కోసం ఎన్నికల సంఘం వాహన అనుమతి పాస్‌లను కూడా మంజూరు చేసింది. ఈ జాబితాలో పార్టీకి అత్యంత ముఖ్యమైన, కీలకమైన నాయకులందరూ ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేత హరీశ్ రావు వంటి ముఖ్య నాయకుల పేర్లు ఈ జాబితాలో ప్రముఖంగా ఉన్నాయి.

మిగితా 5లో...

# నిజామాబాద్ కానిస్టేబుల్

## ప్రమోద్ కుటుంబానికి డీజీపీ పరామర్శ

నిజామాబాద్ : తెలంగాణ పోలీసు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి



ఇటీవల నిజామాబాద్‌లో రౌడీ షీటర్ రియాజ్ చేతిలో దారుణంగా హత్యకు గురైన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. డీజీపీతో పాటు ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, సీపీ సాయి చైతన్య కూడా కానిస్టేబుల్ కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా డీజీపీ, కానిస్టేబుల్ ప్రమోద్ భార్యకు ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును, అలాగే ప్రభుత్వం మంజూరు చేసిన 300 గజాల ఇంటి స్థలానికి సంబంధించిన పత్రాలను అందజేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ప్రమోద్ త్యాగాన్ని గుర్తించిన ప్రభుత్వం తరపున, పోలీస్ శాఖ తరపున ఈ సాయం అందించడం జరిగింది. అనంతరం, కానిస్టేబుల్ ప్రమోద్ భార్య మీడియాతో మాట్లాడుతూ, డీజీపీ తమ కుటుంబాన్ని పరామర్శించి, భరోసా ఇవ్వడం పట్ల కృతజ్ఞత తెలిపారు. ఏ సమయంలో ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటామని హామీ ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అయితే, తన భర్త లేని లోటును ఎవరూ తీర్చలేరని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, తన కుటుంబానికి జరిగినట్లుగా మరే కుటుంబానికి జరగకుండా ఉండేందుకు, టాస్క్ ఆపరేషన్లకు వెళ్లే పోలీసు సిబ్బందికి తగిన భద్రత, ఆయుధాలు (వెపన్స్) కల్పించాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆమె చేసిన ఈ అభ్యర్థన విధి నిర్వహణలో పోలీసుల భద్రత ఆవశ్యకతను నొక్కి చెప్పింది. తరువాత, డీజీపీ శివధర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ, వీరమరణం పొందిన కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియాతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నట్లు మరోసారి స్పష్టం చేశారు. అలాగే, రియాజ్‌ను పట్టుకోవడంలో పోలీసులకు సహకరించి, ఈ క్రమంలో గాయపడిన పౌరుడు ఆసిఫ్‌కు రూ. 50 వేల రివార్డు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగానే, ప్రమోద్ హత్యకు కారకుడైన రియాజ్ జరిగిన ఎన్‌కౌంటర్‌పై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించినట్లు వెల్లడించారు. డీఎస్పీ స్థాయి అధికారితో ఈ ఘటనపై విచారణ చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# జూబ్లీహిల్స్‌లో గెలిపిస్తే పెద్దమ్మ గుడి కట్టిస్తాం: బండి సంజయ్ హామీ

- కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు అయ్యాయని ఆరోపణబీ ఒకరిపై కోపంతో మరొకరికి ఓటేస్తే మోసపోతారని హెచ్చరిక...

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల ప్రచారం రాజకీయ వేడిని పెంచుతోంది. ఈ



ఎన్నికల ప్రచారంలో భాగంగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన ప్రకటన చేశారు. బంజారాహిల్స్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసిన పెద్దమ్మ గుడిని, జూబ్లీహిల్స్‌లో బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే తిరిగి పునర్నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. బీజేపీ అభ్యర్థి నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న బండి సంజయ్, ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రకటన ఆలయ కూల్చివేత వివాదాన్ని ఎన్నికల ప్రచారంలో ప్రధానాంశంగా మార్చింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ అంటే కేవలం అద్దాల మేడలు మాత్రమే కాదని, ఇక్కడ ఎన్నో బస్తీలు ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఈ బస్తీల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. "గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌పై కోపంతో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేశారు. ఇప్పుడు కాంగ్రెస్‌పై కోపంతో మళ్లీ బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మరోసారి మోసపోతారు. బీజేపీతోనే నిజమైన అభివృద్ధి సాధ్యం" అని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మిగితా 5లో...

## అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ



**మల్యాల, అక్టోబర్ 21(మన వార్త ప్రతినిధి)**అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి మల్యాల శాఖ ఆధ్వర్యంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో మంగళవారం అమావాస్య సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజ్ దేశ్ పాండే గురుస్వామి సూచన మేరకు, మల్యాల ఆధ్యాత్మిక గురువు మిట్టపల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కాగా, అంతకుముందు ఆలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండేటి మోహన్, కన్నోజి రవి, గంగారెడ్డి, అట్టపెల్లి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన బిజెపి నాయకులు...

**చిన్న శంకరం పేట అక్టోబర్ 21( మన వార్త ప్రతినిధి)**చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామానికి చెందిన ముంద్రాతి అనసూయ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందారు, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడంతో విషయం



తెలుసుకున్న బిజెపి ఓబీసీ మూర్చ జిల్లా ఉపాధ్యక్షుడు మూర్తి శంకర్ మెదక్ ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అనసూయకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించేందుకు ఆయన కృషి చేశారు, ఈ సందర్భంగా వచ్చిన చెక్కును స్థానిక మండల బిజెపి అధ్యక్షుడు పోగుల రాజు అట్టి చెక్కును అనసూయ కు అందజేశారు, పోగుల రాజు మాట్లాడుతూ ముంద్రాతి అనసూయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని మెదక్ ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకుపోవడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆమెకు డబ్బులు ఇప్పించేందుకు కృషి చేసిన ఎంపీ రఘునందన్ రావుకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బాగా గోని సురేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి దశరథ్, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజుల, బీజేవైఎం కోశాధికారి మధు, బిజెపి సీనియర్ నాయకులు ఎల్లం, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయుడిని అభినందించిన జిల్లా కలెక్టర్



**జగిత్యాల అక్టోబర్ 21 మన వార్త ప్రతినిధి** గొల్లపల్లి మండల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాఘవపట్నంలో జీవశాస్త్రం స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న డి.మల్లేష్ బాటని విభాగంలో ఇథనో మిడిసినల్ ప్లాంట్స్ పై పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మరియు జిల్లా విద్యాధికారి రాము అభినందించారు .ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనంద్ రావు ,యాల్ల అమర్నాథ్ రెడ్డి ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వుటూరి మహేష్ పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్ కి జన్మదిన శుభాకాంక్షలు

**-భువనగిరి మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గంగాదేవి మహేష్...**
**-హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్లు ప్రధాన కార్యదర్శి కందుల శంకర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్ , భువనగిరి మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గంగాదేవి మహేష్ , ఎలగల శివకుమార్ రేషన్ డీలర్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసిన అనంతరం శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ నాపై ఇంత ప్రేమ అభిమానాలతో నన్ను ఆదరించి నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రాష్ట్రంలో , జిల్లాలో , మండలాల్లో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పడుతున్న ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని డీలర్లకు హామీ ఇచ్చారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కమిటీ సభ్యులు

**నార్సింగి అక్టోబర్ 21( మన వార్త ప్రతినిధి)**నార్సింగి మండల కేంద్రంలో నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను నార్సింగి గ్రామ పంచాయతీ ఈఓ నాగభూషణం ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. నిర్మాణాలను పరిశీలించి ఇళ్ల ఫోటోలను ఆన్లైన్ లో నమోదు చేశారు. అనంతరం ఈఓ నాగభూషణం మాట్లాడుతూ వారం లోని మొదటి పని దినంలో ఇందిరమ్మ ఇండ్ల ఫోటోలను తీసి ఇందిరమ్మ ఆప్ లో నమోదు చేయడం తో లబ్దిదారులకు బిల్లులు రావడం జరుగుతుందని , మంగళవారం ఫోటోలను తీసి ఇందిరమ్మ ఆప్ లో నమోదు చేశామని తెలిపారు. ప్రతీ పేదవాడికి సొంతింటి కల కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని, ఆ లక్ష్యాన్ని నెరవేర్చడానికి రాష్ట్ర ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేయడం జరిగిందని ఇందిరమ్మ కమిటీ సభ్యులు అన్నారు. ఇచ్చిన మాట ప్రకారమే లబ్దిదారులకు ఇబ్బందులు కలగకుండా తాత్సారం చేయకుండా వెంట వెంటనే బిల్లులు కూడా మంజూరు చేస్తున్నారని అన్నారు. మండల వ్యాప్తంగా గతంలో ఉమ్మడి రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ హయాం లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు, ప్రస్తుత కాంగ్రెస్ పరభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల తప్ప గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని అన్నారు. రాష్ట్ర, మండల అభివృధి ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని, జరగ బోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు యెన్నం రాజేందర్ రెడ్డి, అంచనూరి రాజేష్, మండల ఫిషర్మెన్ అధ్యక్షుడు గుర్రాల సుధాకర్, మండల యూత్ మాజీ అధ్యక్షుడు బాచి స్వామి, మైనారిటీ నాయకుడు జహీర్ పాల్గొన్నారు.



## జిల్లా రిపోర్టర్ అరుణ్ తేజకు పరామర్శ -బీసీ నాయకుల ఆర్థిక సహాయం భరోసా



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 21 (మనవార్త ప్రతినిధి):** ఏఎస్ఎన్ 24 న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అరుణ్ తేజఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన పట్ల మీడియా వర్గాలు ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీసీ సంఘం జిల్లా నాయకులు కురుమల శంకర్, జక్కుల ఫాల్గుణ తదితరులు మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అరుణ్ తేజ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు. గాయపడిన ఆయన త్వరగా కోలుకోవాలన్న ఆకాంక్షను వ్యక్తం చేస్తూ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తామని వారు హామీ ఇచ్చారు.కురుమల శంకర్ మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజంలో నాలుగో స్థంభంలా పనిచేస్తూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తారని, ఇలాంటి క్లిష్ట సమయంలో వారికి అండగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. జక్కుల ఫాల్గుణ మాట్లాడుతూ అరుణ్ తేజ వంటి నిజాయితీ గల పాత్రికేయులు ప్రజా సమస్యలను ధైర్యంగా రాస్తారని, ఆయన ప్రమాద వార్త బాధ కలిగించిందని, త్వరగా కోలుకుని మళ్లీ మీడియా రంగంలో చురుకుగా వ్యవహరించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు జర్నలిస్టులు సామాజిక అవగాహన కల్పించే వారని, వారికి అవసరమైనపుడు అందరూ భుజాన భుజం కలిపి నిలవాలని పిలుపునిచ్చారు. పరామర్శ కార్యక్రమంలో బీసీ సంఘం సభ్యులు, స్థానిక పాత్రికేయులు, సామాజిక సేవకులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి పేట గ్రామంలో దీపావళి పండుగ సందర్భంగా నరకాసుర వద కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు

**వెంకటాపూర్ రామప్ప అక్టోబర్ 20 మన వార్త ప్రతినిధి** దీపావళి పండగ సందర్భంగా లక్ష్మీదేవి పేట గ్రామంలో నరక చతుర్దశి రోజున నరకాసుర వధ కార్యక్రమము నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి వెంకటాపూర్ మండల ఎస్సై చల్ల రాజు ముఖ్య అతిథిగా రావడం జరిగింది వారికి గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు శాలువ తో సత్కరించి వారి చేతుల మీదుగా నరకాసుర సుధా



కార్యక్రమం జరిపించడం జరిగింది తదానంతరం అన్నప్రసాద వితరణ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ఎంబటి సదయ్య, మడుపోజు రాజు ,విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు శివకుమార్ ఆచార్యులు, ఉపాధ్యక్షులు పబ్బ శివరాజ్ ,ఉప్పుల వినయ్ కుమార్ , కటకం శివకుమార్, కటకం సతీష్ కుమార్ , ఈదులకంటి శ్రీనివాస్ ,మామిడి చంద్రమౌళి ,కొండ తిరుపతి, కరుపోతుల యాదగిరి, ఒంటేరి వేణు,గడ్డం రమేష్, వావిళ్ళ సాయికుమార్, కొండపర్తి రమేష్, ఉప్పుడు రవీందర్,నక్క సాయితేజ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ si చల్ల రాజు మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలల్లో ప్రతి పండగను శాంతి యుతంగా జరుపుకోవాలని, వాతావరణ కాలుష్య నియంత్రణకు అందరూ దోహద పడాలని, గ్రామాల్లలో అల్లర్లు జరగకుండా పండగలు జరుపుకోవాలని కోరారు.

## జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశానుసారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ముఖ్యఅతిథిగా కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల అక్టోబర్ 21 మన వార్త ప్రతినిధి** జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ అమరవీరులకు ఘన నివాళి అర్పించారు.విధి నిర్వహణలో అమరులైన పోలీస్ సేవలు మరువలేనిదని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు.శాంతిభద్రతల కోసం పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టర్ మరియు ఎస్పీ అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి కష్ట నష్టాల్లో భరోసాగా ఉంటామని ,పోలీస్ అమరవీరుల కుటుంబాలు పడుతున్నటు వంటి ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకుని తగిన పరిష్కారం చూపిస్తామని తెలిపారు.

## షాబాద్ మండలంలో బి.సి ఎస్సీ మైనారిటు ,ఎస్టీ,జే.ఏ.సీ రౌండ్ టేబుల్ సమావేశం

**షాబాద్ అక్టోబర్ 21 (మన వార్త ప్రతినిధి)** ఈ రోజు షాబాద్ మండలములో బి.సి. ఎస్సీ. మైనారిటీ మరియు యస్ట్ జె.ఏ.సి. రౌండ్ టేబుల్ సమావేశము ఏర్పాటు చేయడము జరిగింది. వరి సమావేశములో బి.సి. యస్సి. ఎస్బి, మరియు మైనారిటి సభ్యులు ఏ ఏకము కావాలని సంఖ్యలు తీర్మానించడము జరిగింది. తదుపరి కార్యాచరణ 23-10-2025 గురువారము రోజున షాజాద్ మండల అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని కులసంఘాల జె. ఏ.సి మండల కమిటీ వేయడము జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి బి.సి. సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ యాదవ్ గారు పాల్గొన్నారు. మరియు జనచైతన్య- సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్లగల్ల మల్లేష్ గౌత మ్నగారు మరియు డాఎం బిఆర్ అంబేడ్కర్ జాతీయ అద్యకు అవార్డు గ్రహీత మల్ల. వెంకటేష్ గారు చొక్క వేట అంజనేయులు గారు బిసి సేన్ మండల అద్యక్షులు దయాకర్ చారిగారు యూత్ అధ్యక్షులు బండ అజయ్కుమారగారు చందుగారు ఎ. జంగయ్యగారు శేఖర్, మల్లేష్, సత్యమ్, మహేష్, పాను గంటి రాములు, శ్రీనివాస్ తా తది తరులు పాల్గొన్నారు.



## ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**శ్రీరంగాపురం అక్టోబర్ 21 : (మన వార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని గాంధీ చౌక్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని ఏఎస్ఐ మన్నెపు రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని,వారి త్యాగాలను మన నిరంతరం గుర్తు చేసుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## స్వాముల అన్నప్రసాద సేవలో తరిస్తున్న భక్తజనం...

**ఉమాశంకర్ రెడ్డి గురుస్వామి.**మహా పాదయాత్రగా బయలుదేరిన మన గురుస్వామి మహా పాదయాత్ర బృందం మంగళవారం రోజున మహబూబ్నగర్ జిల్లా కొత్తకోటలో నిర్మాణంలో ఉన్న శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో భిక్షా కార్యక్రమం కోసం ఆగడం జరిగింది. ఈరోజు స్వాములకు భిక్షా కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి గ్రామానికి చెందిన విశ్వ విజ్ఞాచారి వారి ధర్మపత్ని పవిత్ర, కుమారుడు అక్షయ్ చారి, కుమార్తె ప్రణీత ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ ఆశ్వీజ అమావాస్య శ్రీ కేదారేశ్వర వ్రతం రోజున స్వాములకు అన్నప్రసాదాన్ని ఏర్పాటుచేసిన విశ్వ విజ్ఞాచారి కుటుంబం పైన అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నదాన ప్రభువైన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారిని వేడుకుంటున్నట్లు తెలియజేశారు. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త భాస్కర శ్రీనివాసరావు మన గురుస్వామి మహా పాదయాత్ర బృందం సభ్యులను కలుసుకుని ఉమాశంకర్ రెడ్డి గురుస్వామి ని ఘనంగా సత్కరించడం జరిగింది. అదేవిధంగా మహాపాదయాత్రగా వెళుతున్న మన గురు స్వామి మహా పాదయాత్ర బృందం సభ్యులకు శ్రీశ్రీతిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దివ్య ప్రసాదాన్ని స్వాములకు అందించి తనవంతు సహాయాన్ని అందించడం జరిగింది. మహా పాదయాత్రగా వస్తున్న మనకు గత ఐదు రోజులుగా ఎంతోమంది స్వాములు భిక్షా కార్యక్రమాలు అల్పాహార కార్యక్రమాలను ఏర్పాటు చేయడం నిజంగా ఆనందదాయక మని మరి స్వాముల సేవలో పాలుపంచుకోవడానికి వచ్చి స్వాములకు తన సహాయ సహకారాలు అందించిన భాస్కర శ్రీనివాస రావు పైన వారి కుటుంబ సభ్యులందరి పైన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు తలపెట్టిన ప్రతి పని విజయవంతంగా పూర్తి కావాలని ఆ శక్తిని భక్తిని శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారు వారికి ప్రసాదించాలని మన గురు స్వామి మహా పాదయాత్ర బృందం తరపున శ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారిని వేడుకుంటున్నట్లు గురుస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు గోపాల్ రెడ్డి గురుస్వామి, ముత్యం రెడ్డి గురుస్వామి, వేమారెడ్డి స్వామి, శంకర్ పల్లి రఘురాం రెడ్డి స్వామి, మున్నాస్వామి, మన్నాన్ పల్లి సిద్దు స్వామి, హైతబాద్ మల్లేష్ స్వామి, రామంతపూర్ శ్రీకాంత్ రెడ్డి స్వామి, ప్రొద్దుటూరు లక్ష్మారెడ్డి స్వామి, ఈ కార్యక్రమం ఏర్పాటు కోసం వచ్చిన కందవాడ సీతారాం రెడ్డి స్వామి, టంగుటూరు నరసింహారెడ్డి స్వామి, ఎన్కేపల్లి అంజిరెడ్డి స్వామి, వివిధ గ్రామాల గురు స్వాములు, స్వాములు పాల్గొన్నారు.



## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**-సిపిఎం డివిజన కార్యదర్శి మడుపల్లి గోపాలరావు...**

**మధిర,అక్టోబర్ 21(మన వార్త):**అకాల వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు డిమాండ్ చేశారు.మంగళవారం మధిర నియోజకవర్గం ఎరుపాలెం మండలంలోని భీమవరం,మామునూరు గ్రామాల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దివ్యల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావుతో కలిసి గోపాలరావు పరిశీలించారు.పాడైపోయిన పత్తి,మిర్చి,వరి పంటల స్థితిని రైతులు స్వయంగా సిపిఎం బృందానికి వివరించారు.రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న మడుపల్లి గోపాలరావు ప్రభుత్వ తీరును ఎండగట్టారు.రైతులు పంట నష్టంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, రుణాల భారంతో కుటుంబ ఖర్చులు, విద్య,ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. రైతులు భవిష్యత్తులో వ్యవసాయ కార్యకలాపాలను కొనసాగించడం కూడా సవాలుగా మారిందని, తక్షణ సహాయం అవసరమని అన్నారు.రైతుల సమస్యలను సమగ్రంగా అంచనా వేసి ప్రతి రైతుకు ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నేతలు కన్నెబోయిన శ్రీనివాసరావు,గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతురావు, షేక్ లాలా కరీం,జానీ,గొల్లపూడి చిన్న కోటేశ్వరరావు, అనుముల కోటేశ్వరరావు, బండారుపల్లి రాజారావు, గొల్లపూడి నారాయణ,తల్లాపురెడ్డి వెంకటరెడ్డి, శీలం వెంకటేశ్వరరావు,స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి



**-మధిరకు రెండవసారి దక్కనున్న మరొక గౌరవం...**

**మధిర,అక్టోబర్ 21 ( మన వార్త )** మడపల్లి గ్రామానికి చెందిన వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి.భట్టి విక్రమార్క గారి ముఖ్య అనుచరుడిగా విశ్వసనీయతకు నిబద్ధతకు ఆశించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి వరించబోతోంది. గత 20 సంవత్సరాలుగా పార్టీ పిలుపుమేరకు విధేయతతో పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చేందుకు భట్టి విక్రమార్క గారు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్య భూమిక పోషించారు.కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రాజకీయాలు మరింత మెరుగా తీర్చిదిద్దేందుకు బట్టి విక్రమార్క గారు అడుగుజాడల్లో నడుస్తానని తెలియజేశారు. వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి పదవి రాబోతున్నందుకు మధిర నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా దీపావళి వేడుకలు...

**చిన్న శంకరంపేట అక్టోబర్ 21 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలంలో దీపావళి వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు అంబరాన్నంటే విధంగా సంబరాలు ఘనంగా జరుపుకున్నారు, ఉదయం నూతన వస్త్రాలు ధరించి హారతులు తీసుకున్నారు సాయంత్రం వ్యాపారు తమ వ్యాపార సంస్థల వద్ద లక్ష్మీ పూజలను ఘనంగా జరుపుకున్నారు, వేడుకల్లో వ్యాపారస్తులతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా పూజారి సంగమేశ్వర్ మాజీ సర్పంచ్ రాజిరెడ్డిలు మాట్లాడుతూ అశ్వయుజమాసం బహుళ అమావాస్య రోజు లక్ష్మీదేవి జన్మించిందని నరకాసురుడని రాక్షసుని విష్ణుమూర్తి సంహరించాడని స్వాతి నక్షత్రం అమావాస్య రోజు క్షీరసాగరం నుండి లక్ష్మీదేవి ఉద్భవించిందని, అందుకే వ్యాపారస్తులు తమ వ్యాపార సంస్థల వద్ద లక్ష్మీ పూజలు నిర్వహించడం జరుగుతుందని వ్యాపార వ్యవహారాలు వృద్ధి చెందుతాయని వారు తెలిపారు. చీకటిని పారద్రోలి ఏ విధంగా అయితే వెలుగులు నింపుతుందో ప్రజలంతా కూడా సంతోషంగా ఉండాలని వారన్నారు, ప్రజలంతా కూడా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉంటూ వారి జీవితాల్లో వెలుగులు నింపే విధంగా అమ్మవారి కృప అందరిపై ఉండాలని వారన్నారు, ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అంజిరెడ్డి,మాజీ సర్పంచులు శ్రీమాన్ రెడ్డి, రామకృష్ణయ్య, రాజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చిరంజీవి, న్యాయవాది శ్రీనివాస్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు గౌస్, బిజెపి మండల అధ్యక్షులు రాజు, కంజర్ల చంద్రశేఖర్, తోపాటు వ్యాపారస్తులు పాల్గొన్నారు.



## శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం : కలెక్టర్ జితేష్.వి.పాటిల్

**-అమరవీరుల త్యాగాలు మరువలేనివి ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 21 (మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హేమచంద్రపురం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులందరూ అమరవీరుల స్మారక స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పరేడ్ కమాండర్ లాల్ బాబు ఆధ్వర్యంలో సాయుధ దళ పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం, కలెక్టర్ మాట్లాడుతూ “శాంతియుత సమాజమే పోలీసుల ప్రధాన లక్ష్యం. పటిష్టమైన శాంతిభద్రతలతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం. ప్రజల భద్రత, దేశ అంతర్గత రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోంది. ఎలాంటి అవాంఛనీయ పరిస్థితుల్లోనూ ప్రజల కోసం ముందుంటున్న పోలీస్ వ్యవస్థ త్యాగం భావితరాలకు స్ఫూర్తిదాయకం” అన్నారు.ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ “అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ సిబ్బందిని స్మరించుకుంటాం. ప్రజల రక్షణ కోసం ఎండ, వాన, రాత్రి, పగలు తేడా లేకుండా కర్తవ్యబద్ధంగా సేవలందించే పోలీసు సిబ్బంది త్యాగం అమూల్యం. 1959లో లడఖ్‌లో చైనా దాడి సమయంలో వీరోచితంగా పోరాడిన సీఆర్పీఎఫ్ జవాన్ల స్మారకార్థం అక్టోబర్ 21న ఈ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటాం” అన్నారు.దేశవ్యాప్తంగా తీవ్రవాదులు, సంఘవిద్రోహశక్తులతో పోరాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన 191 మంది అమరవీరుల పేర్లను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ చదివి వినిపించారు. అనంతరం అధికారులందరూ అమరవీరుల స్తూపానికి పూలమాలలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు, డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, ఆర్ఐలు, పోలీస్ కార్యాలయ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి అండగాఉండి ఆర్థిక సాయం చేసిన చింతపల్లి వెంకటయ్య గౌడ్

**కల్వకుర్తి అక్టోబర్ 21 మన వార్త ప్రతినిధి.**మాడుగుల మండల కేంద్రంలోని చంద్రాయన్ పల్లి. గ్రామంలో బైకని తానయ్య కుమారుడు బైకని శేఖర్ హైదరాబాదులో ప్రైవేట్ హాస్పిటల్ లో అనారోగ్య కారణాల వల్ల చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న వెంటనే చింతపల్లి వెంకటయ్య గౌడ్ తన జననీ ఫౌండేషన్ తరపున అట్టి కుటుంబానికి అండగా ఉండి అధైర్య పడొద్దని ఎలాంటి అవసరం ఉన్న సహాయం చేయడానికి తను ఉంటానని చంద్రయన్ పల్లి వెళ్లి జనని ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్ మృతుని కుటుంబ సభ్యులకు5000 రూపాయలు ఆర్థికసాయంఅందించడంజరిగింది.చనిపోయిన బైకని శేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని తన ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కలకొండ గ్రామ వాస్తవులు. సుమన్ గౌడ్.బచ్చమోని మల్లేష్ యాదవ్. నరసింహ యాదవ్. మల్లేష్ గౌడ్.సత్యనారి.నాగేష్.కావాలి యాదయ్య. ఎండి జాంగిర్. సముద్రాల దుర్గయ్య. బైక్ నిమల్లేష్.ఎలుగులకొండల్. తానయ్య.. బైకున్ కృష్ణయ్య కలకొండ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సమీకృత వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 21 (మన వార్త ప్రతినిధి)** ములకలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం విస్తృత పర్యటన చేపట్టిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ రైతులతో భేటీ అయ్యారు. సమీకృత వ్యవసాయం ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.పర్యటనలో కలెక్టర్ రాజుపేట గ్రామంలోని చింతకాయల నాగేశ్వరరావు, కుమారి దంపతులు నిర్వహిస్తున్న కౌజు పిట్టల యూనిట్‌ను పరిశీలించారు. రైతు తెలిపిన వివరాల ప్రకారం, 300 కౌజు పిట్టలను పెంపకం చేసి, నాటు కోళ్లు, మేకలతోపాటు నిర్వహించిన ఈ యూనిట్ ద్వారా నెలకు సుమారు 15,000 ఆదాయం లభించిందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే సంవత్సరంలో జిల్లాలో 500 చేపల పెంపక యూనిట్లను ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నామని, చేపల పెంపకంతోపాటు కౌజు పిట్టలు, నాటు కోళ్లు, మేకల పెంపకం వంటి సమీకృత వ్యవసాయ విధానాలు అమలు చేయడం ద్వారా రైతులు నెలవారీగా స్థిరమైన ఆదాయం పొందవచ్చని చెప్పారు. ఈ ఆదాయం చేపల పెంపకానికి తీసుకున్న రుణాల ఈఎంఐగా చెల్లింపుకు ఉపయోగపడుతుంది. అదనంగా, పామాయిల్ సాగులో అంతర్పంటగా మునగ సాగు చేపట్టాలని సూచించారు.తదుపరి పూసగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ వర్కర్లు తయారు చేస్తున్న బయోచార్ (జీవ బొగ్గు) తయారీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఎండిన చెట్ల కొమ్మలు, తుమ్మ వంటి పదార్థాలను చిన్న ముక్కలుగా చేసి మంట ద్వారా బయోచార్ తయారు చేసే విధానాన్ని సమీక్షించారు. కలెక్టర్ సూచన మేరకు, బయోచార్‌ను గోమూత్రం మరియు గోవుపేడలో కొన్ని రోజులు నానబెట్టి ఆరబెట్టి పొడిచిన తర్వాత పంటలకు సేంద్రియ ఎరువుగా ఉపయోగిస్తే భూసారం మెరుగుపడి అధిక దిగుబడులు సాధ్యమవుతాయని తెలిపారు. గ్రామపంచాయతీలు చెత్త సేకరణలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని ఆదేశించారు. డంపింగ్ యార్డుల్లో తయారైన కూరగాయ వ్యర్థాల కంపోస్ట్ ఎరువును కూడా కలెక్టర్ పరిశీలించారుతదుపరి పర్యటనలో కలెక్టర్ పాతగంగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణవాటికను సందర్శించారు. పిల్లలతో ముచ్చటించి, వారికి అందిస్తున్న ఆహారం, ఆర్గానిక్ పద్ధతిలో పండించిన ఆకుకూరలు, కూరగాయల గురించి వివరాలు తెలుసుకున్నారు. సిబ్బంది వివరాల ప్రకారం, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పోషణవాటిక ఏర్పాటు చేయడం ద్వారా పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు ఉచితంగా పండిన ఆకుకూరలు, కూరగాయలు అందుతున్నాయి.కలెక్టర్ అన్ని ఆకుకూరలను వారానికి మారుతూ అందించాలనూ, మునగ, వెలగా, చింత, ఉసిరి, కరివేపాకు వంటి మొక్కలను కూడా పెంచాలని సూచించారు. గర్భిణీల కోసం ప్రత్యేక పోషకవాటికలు ఏర్పాటు చేసి, వారికి సమృద్ధమైన పోషకాహారం అందించగలిగే విధంగా అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించాలని ఆయన సూచించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అధికారి, కలెక్టర్ విద్యా చందన, తాసిల్దార్ గన్యా నాయక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీకాల కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాస్

**-పాడి రైతులు తమ పశువులకు తప్పకుండా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి...**

**-ప్రతి ఆరు నెలలకు ఒకసారి గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి...**

**మునగాల అక్టోబర్ 21(మన వార్త ప్రతినిధి)** పాడి రైతులు తమ పశువులకు తప్పకుండా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు.ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న ఈ గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళవారం మునగాల మండలం జగన్నాధపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం కొనసాగుతున్న తీరును రేపాల పశు వైద్యాధికారి మమతను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన టీకా మందును ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ప్రతి పశువుకు తప్పకుండా టీకా వేయించాలన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి గాలికుంటు నివారణ టీకాలు వేయించడం ద్వారా పాడి పశువులు ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. జీవాలు గాలికుంటు వ్యాధి బారిన పడడం వల్ల పాల ఉత్పత్తి తగ్గిపోవడం, కాలి డెక్కలలో పగుళ్లు ఏర్పడి నడవలేకపోవడం, నోటిలో పుల్లతో చొంగ కారడం, చూడి పశువులు అబార్షన్లు అవ్వడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. రైతులు ముందు జాగ్రత్త కొరకు తప్పకుండా తమ పశువులకు గాలికుంటు నివారణ టీకాలు చేయించుకోవాలని సూచించారు. రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం రేపాల పశు వైద్యశాలలో పశుగ్రాస క్షేత్రంను జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాస్ సందర్శించారు.ఈ ఉచిత టీకాల కార్యక్రమంలో సుమారు 100 పశువులకు గాలికుంట టీకాలు వేయడం జరిగిందని డాక్టర్ మమత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ ప్రమీల, గోపాలమిత్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## కామ్రేడ్ జిల్లపల్లి నెహ్రూ మృతి సిపిఎం పార్టీకి తీరం లోటు..



**మునగాల అక్టోబర్ 21(మన వార్త ప్రతినిధి)** మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు జిల్లేపల్లి నెహ్రూ వయసు 65 గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. సమాచారం తెలుసుకున్న సిపిఎం పార్టీ నాయకులు జిల్లేపల్లి నెహ్రూ పార్థివ దేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో గోపిని రామిరెడ్డి, గట్టు వెంకటరామయ్య, మాతంగి గోపయ్య తండ్రి జిలపల్లి బొడ్డు మట్టయ్య వారసత్వాన్ని కొనసాగిస్తూ ఎర్రజెండా పక్షాన దళిత గిరిజనులకు భూములు పంచటం తన పాత్ర మరువలేనిదని కొనియాడారు. మృతుడు కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కామ్రేడ్ జిల్లపల్లి నెహ్రూ అంతిమ యాత్ర లో కళాకారుల ఆటపాటలతో ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాలు డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, సిపిఎం సీనియర్ నాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు కోట గోపి, బచ్చలకూర స్వరాజ్యం, ఎస్కే సైదా ముత్యాలు,,దేవరం వెంకటరెడ్డి, గోపిని రామిరెడ్డి, మాతంగి వెంకన్న,జిల్లెపల్లి శ్రీనివాస్,కోట లడ్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య, మాతంగి బసవయ్య,జిల్లేపల్లి వెంకటేశ్వర్లు,సోమపంగు గోపి,జిల్లేపల్లి శీను, ప్రజా కళాకారులు కోట వీరాస్వామి,కుడుముల కోండల్,నెమ్మాది మనోజ్, బంధువులు మిత్రులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సెలెక్ట్ ఊరుకొండ పేట విద్యార్థి సోయల్



**కల్వకుర్తి. అక్టోబర్ 21. మన వార్త ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామానికి చెందిన ఎండి.సోయల్ అచ్చంపేట సోషల్ వెల్ఫేర్ అకాడమీలోఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. వచ్చేనెల 4 ఉత్తర ప్రదేశ్ లో జరిగే షూటింగ్ బాల్ జాతీయస్థాయిలో ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా సోహెల్ మాట్లాడుతూచదువుతోపాటు విద్యార్థులకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం ఇవ్వాలని తన ఇంట్లో వాళ్ల ప్రోత్సహించడం వల్ల ఈరోజు జాతీయస్థాయికి ఎంపికయానని తన తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తానని. తన కుటుంబ సభ్యులుతననుప్రోత్సహించిన ఆమేర్. ఇబ్రహీం. మరియు ఉపాధ్యాయులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు

## ఊర పిచ్చుక కు ప్రాణం పోసిన డాక్టర్



**కోదాడ అక్టోబర్ 21(మన వార్త ప్రతినిధి)** కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డాక్టర్ పెంటయ్య, ఫ్యాన్ కు తగిలి రెక్క విరిగిన ఓ ఊర పిచ్చుక కు శస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. అనంతగిరి మండల కేంద్రానికి చెందిన పాత్రికేయుడు కరుణాకర్ ఇంట్లో ఈ పిచ్చుక కు ప్రమాదం జరగడంతో, ఆయన దానిని కోదాడ పశు వైద్యశాలకు తరలించారు. అల్ప ప్రాణులని వదిలేయకుండా చికిత్స అందించిన డాక్టర్ పెంటయ్య ను పలువురు అభినందించినారు.

## అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**కల్వకుర్తి అక్టోబర్ 21 మన వార్త ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ అమరవీరులసంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఘనమైన నివాళులర్పించిన జిల్లా ఎస్పీ



శ్రీ.గైక్వాడ్ వైభవ్ రఘునాథ్. నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు అక్టోబర్ 21 "పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ ఐఏఎస్ పాల్గొన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసు వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని, సమాజ శ్రేయస్సు కోసం రాత్రి, పగలు తేడాలేకుండానిర్విరామంగా,ఎంతో ధైర్య సాహసాలతో పోలీసు వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు.విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన వారి త్యాగాలు స్ఫూర్తిదాయకమని తెలిపారు.విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగాలు స్మరించుకుంటూ "అమరుల స్తూపానికి" పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించినారు.

## కోదాడలో వర్షం ప్రధానవీధులన్ని జలమయం



**కోదాడ అక్టోబర్ 21(మన వార్త ప్రతినిధి)** కోదాడ పట్టణంలో మంగళవారం ఉదయం నుండి పొడిగా ఉన్న వాతావరణం మంగళవారం సాయంత్రానికి ఒక్కసారిగా మారిపోయింది. ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ ఆకస్మిక వర్షం వల్ల పట్టణంలోని ప్రధాన వీధులన్నీ జలమయమయ్యాయి.రోడ్డు ప్రక్కన చిరు వ్యాపారులు వర్షం వల్ల తీవ్ర ఇబ్బందులు పడ్డారు.పాఠశాల నుంచి ఇంటికి వెళ్లి విద్యార్థులు, ఆఫీసుల నుండి ఇంటికి వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## పాఠ్య పుస్తకాల పంపిణి



**వాజేడు అక్టోబర్ 21 మనవార్త** వాజేడు మండల విద్యా వనరుల కేంద్రం నందు ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్య పుస్తకాలు పార్ట్ 2 వివిధ పాఠశాలను వాజేడు మండల విద్య శాఖ అధికారి తెజోవత్ వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు.అలాగే ఉల్లాస్ మెటీరియల్ ను సెర్ఫ్ ఏపీఎం సహకారంతో వాలంటీర్లకు సంబంధించిన మార్గదర్శిని, బ్రౌజర్స్, లెర్నర్స్ కు సంబంధించిన అక్షర వికాసం పుస్తకాలను పంపిణీ చేయడం జరిగినది.

## తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

**-జిల్లా కలెక్టర్ ఎం హరిత పిలుపు...**
**-ఈ నెల 25వ తేదీతో ముగియనున్న సర్వే...**

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 21 ( మన వార్త ప్రతినిది,** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగియనున్నది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఎం హరిత ఒక ప్రకటనలో తెలియ చేశారు.



## పేకాట స్థావరం పై దాడి 85 వేలు స్వాదీనం...



**జహీరాబాద్, అక్టోబర్ 21 (మన వార్త):** పేకాట ఆడుతున్న స్థావరం పై దాడి చేసి 55 మంది జూదరులను, 52 పేకాట ముక్కలను, (85, 550:00) ఎనభై ఐదు వేల ఐదు వందల యాభై రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ పత్రిక ప్రకటనలో తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు పట్టణంలోని బాగారెడ్డి పల్లి, చెన్నారెడ్డి నగర్, మాణిక్ ప్రభు వీధి పోచమ్మ మందిరం, అర్యనగర్ రెండు చోట్ల, అల్లీపూర్ లో రెండు చోట్ల మొత్తం ఎనిమిది పేకాట స్థావరాలపై పోలీసు సిబ్బందితో కలిసి దాడి చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. అసాంఘిక చర్యలకు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరు అతీతులు కారని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే కార్యక్రమం

**-సమాజంలో రోజురోజుకీ పోలీసు బాధ్యత పెరుగుతున్నది సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్...**
**-నేటి ప్రశాంత సమాజం పోలీసు త్యాగఫలం సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా...**

**కోదాడ అక్టోబర్ 21(మన వార్త ప్రతినిధి)** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అమరవీరులకు ఘనమైన నివాళి ఘటిస్తూ వారి స్మృతిలో పరేడ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఐఏఎస్ హాజరై జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ తో కలిసి పోలీసు అమరవీరులకు పుష్ప గుచ్చాలతో శ్రద్ధాంజలి ఘటించారు.పోలీసు సిబ్బంది, అధికారులు తమ స్మృతి పరేడ్‌తో నివాళులు అర్పించారు, పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వారి సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ తెలిపారు. 2015 సం. ఏప్రిల్ ఒకటవ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రం కొత్త బస్టాండ్ వద్ద ఉగ్రవాదుల దాడిలో అమరులైన కానిస్టేబుల్ లింగయ్య మరియు హెూంగార్డు మహేశ్వర్ కుటుంబాలకు 200 గజాల చొప్పున ఇంటి స్థలాన్ని కేటాయించి వారికి పట్టా అందించారు. జిల్లాలో అమరులైన హెడ్ కానిస్టేబుల్ బడే సాహెబ్, కానిస్టేబుల్ లింగయ్య హెూంగార్డు మహేశ్వర్ ల పిలల్లకు చదువుల ఖర్చులకు గాను జిల్లా కలెక్టర్ నిధుల నుండి ఆర్థిక సహాయం అందించారు. పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు హాజరై తమ కన్నీళ్లతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గత సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా శాంతిభద్రతల రక్షణ ప్రజల రక్షణలో విధులు నిర్వర్తిస్తూ అసాంఘిక శక్తుల చేతుల్లో అమరులైన 191 మంది పోలీసు జవాన్లను స్మరించడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రోజూ రోజుకు సమాజంలో పోలీసు బాధ్యత పెరుగుతుంది, బాధ్యతలకు అనుగుణంగా పోలీసు సిబ్బంది కూడా అన్ని పరిస్థితులకు ఎదురు నిలుస్తూ జిల్లాలో పోలీసు సిబ్బంది బాధ్యతగా విధులను నిర్వర్తిస్తున్నారన్నారు, దేశంలో రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా జీవించాలి అంటే పోలీసు సిబ్బంది త్యాగాలు చేయక తప్పదు, పోలీసు విధులకు సహకరిస్తూ వారి కుటుంబాలు కూడా త్యాగాలు చేస్తున్నాయి అన్నారు, అమరులైన పోలీసుల కు అందరికీ ఘనంగా శ్రద్ధాంజలి తెలుపుతున్నాను. పోలీసుల అమరవీరుల త్యాగాలు చీరస్మరణీయం అన్నారు. పోలీస్ సిబ్బంది ప్యాషన్ తో పనిచేస్తున్నారని ప్రజలకు ఎల్లప్పుడూ రక్షణ కల్పించడంలో అహర్నిశలు కృషి చేస్తున్నారు అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నదని అన్నారు. శత్రువులతో పోరాడుతూ రక్షణ కల్పిస్తున్నారని సూచించారు. 1959 అక్టోబర్ 21వ తేదీన లడక్ సరిహద్దు ప్రాంతంలో హాట్స్ప్రింగ్ ప్రాంతం వద్ద జరిగిన జవానుల విరోచక పోరాటాన్ని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. విధుల నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల ప్రతి ఒక్కరికి నివాళులు పెట్టిస్తున్నానని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలిపారు. జిల్లాలో ఉన్న పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ సహకారాలు అందించడానికి జిల్లా ఎస్పీ గారితో కలిసి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం నిజామాబాద్ జిల్లాలో నేరస్తుని దాడిలో అమరుడైన కానిస్టేబుల్ ప్రమోద్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రజల తరఫున జిల్లా పోలీస్ శాఖ తరఫున ఘనమైన నివాళి ఘటిస్తున్నానని తెలిపారు. నేటి ప్రశాంత సమాజం పోలీసు అమరవీరుల ప్రాణాల త్యాగ ఫలితమేనని, శాంతిభద్రతలు కాపాడుటలో పోలీసు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తూ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజలకు రక్షణ కల్పిస్తున్నారు, తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు నక్సలైట్ల ప్రభావం తగ్గడంలో, తగ్గించడంలో పోలీసుల విరోచిత కృషి, పోలీసుల ప్రాణ త్యాగ ఫలితమే అన్నారు. ప్రభుత్వ సహాయంతో శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసులు అన్ని విధాలుగా కృషి చేస్తున్నారు,మునుముందు కూడా శాంతి భద్రతలను కాపాడటంలో ప్రాణాలను సైతం లెక్క చేయక పని చేస్తాము. గుండెలు పిండేసే సంఘటనను సైతం లెక్క చేయక అసాంఘిక శక్తులు తో పోరాడి కుటుంబాలను సైతం వదిలి విరోచిత పోరాటం చేశారు అన్నారు.శాంతి భద్రతలను కాపాడటం కోసం పోలీసు సిబ్బంది నిర్విరామంగా పనిచేస్తూ వారి జీవితాలను సైతం లెక్కచేయడం లేదు, ప్రజలకు భద్రత భావం కల్పిస్తున్నాం, రాత్రి, పగలు, ఎండ, వాన లాంటి వాతావరణ పరిస్థితులను లెక్క చేయక ముందుకు సాగుతున్నారు, పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సంక్షేమాలకు కృషి చేస్తాము, పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 31వ తేదీ వరకు పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ఫ్లాగ్ డే కార్యక్రమాల్లో ప్రజలు పౌరులు అధికారులు ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు అందరూ భాగస్వామ్యమై అమరవీరులకు నివాళులు ఘటించాలి అని కోరారు.స్మృతి పరేడ్ కమాండర్ గా ఆర్ఎస్ఐ అశోక్ వ్యవహరించగా,జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి 191 మంది పోలీస్ అమరుల పేర్లను స్మరించారు.పోలీసు కళాబృందం వారు సాంస్కృతిక కార్యక్రమాలతో నివాళి ఘటించారు కల్పించారు.ఈ కార్యక్రమం నందు జిల్లా అధనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డి.ఎస్.పి ప్రసన్నకుమార్, డిఎస్పీ నర్సింహ చారి, డీఎస్పీ రవి, ఏం మంజు భార్గవి, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, సిఐలు శివశంకర్, రాజశేఖర్, నాగేశ్వరరావు, నరసింహారావు, వెంకటయ్య, రామకృష్ణా రెడ్డి, ప్రతాప్, అధ్యక్షులు రామచందర్ గౌడ్, అర్ఎస్సైలు ఎం.అశోక్, కె అశోక్, సురేష్, సాయిరాం, రాజశేఖర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## షార్ట్ సర్క్యూట్ తో ఫర్నిచర్ దగ్ధం...



**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక గాంధీ పార్క్ ఎదురుగా ఉన్న ఓ ఇంట్లో మంగళవారం రోజు సాయంత్రం 6 సమయంలో షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో టీవీ కూలర్ ఫర్నిచర్ పిల్లలు చదువుకుంటున్న పుస్తకాలు సర్టిఫికెట్లు పూర్తిగా కాలిపోయాయి. అయితే ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఆ సమయంలో ఇంట్లో రెంటుకు ఉండేవాళ్లు కింద ఫర్నిచర్ షాపులో ఉన్నారు.

## పేకాట జూదరుల పై కేసు నమోదు...



**జహీరాబాద్, అక్టోబర్ 21 (మన వార్త):** పేకాట ఆడుతున్న 13 మంది జూదరులపై కేసు నమోదు చేసినట్లు గ్రామీణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యం కాశీనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ పరిధి బాబా నగర్, శిల్పా వెంచర్ కాలనీలలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న ఎస్ఐ తన సిబ్బందితో దాడి చేసి (12450/-) పన్నెండు వేల నాలుగు వందల యాభై రూపాయలు నగదు, 52 పేకాట ముక్కలను స్వాదీనం చేసుకున్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపా లకు పాల్పడితే చట్టరీత్య చర్యలు తప్పవని ఎస్ఐ కాశీనాథ్ హెచ్చరించారు.

## ఇద్దరు పిల్లలతో కలిసి మహిళ ఆత్మహత్యా యత్నం



**జహీరాబాద్, అక్టోబర్ 21 (మన వార్త):** కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై ఓ మహిళ తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్యా యత్నం చేసింది. జహీరాబాద్ గ్రామీణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యం కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం జహీరాబాగ్ మండల పరిధి బుర్దిపాడ్ గ్రామ నివాసితురాలు అమలాపురం నాగరాణి తన భర్త సంతోష్ రెడ్డి తో గొడవ పడి, తన ఇద్దరు పిల్లలు దీపక్ రెడ్డి, అక్షర లతో కలిసి కొత్తూరు నారింజ (ప్రాజెక్టు) వాగులో దూకి ఆత్మ హత్య చేసుకోవడానికి ప్రయత్నించింది. మహిళ ఆత్మ హత్యా యత్నం చేస్తుండగా స్థానికులు విషయాన్ని గ్రామీణ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న దగ్గరలో ఉన్న పోలీసులు వెంటనే నారింజ వాగు దగ్గరకు వెళ్ళి సదరు మహిళతో మాట్లాడి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. సదరు మహిళ కుటుంబ కలహాలతో ఆత్మ హత్య చేసుకోవడానికి ప్రయత్నించిన విషయం తెలుసుకున్న ఎస్ఐ ఆమెకు తగు కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# పోలీసుల త్యాగం మరువలేనిది...



**-అమరులైన పోలీసులకు నివాళు లర్పించిన యువత,పోలీస్ శాఖ...**

**ఇల్లంతకుంట,అక్టోబర్ 21 (మన వార్త (ప్రతినిధి):**దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగం ఎప్పటికీ మరువలేనిదని ఇల్లంతకుంట స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్,రెండవ ఎస్సై లక్పతి తెలిపారు.మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో యువతతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ పోలీస్ స్టేషన్ నుంచి వివేకానంద విగ్రహం మీదుగా బస్టాండ్ వరకు సాగింది.విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరులకు జోహార్లు అర్పించారు.అనంతరం బస్టాండ్ ప్రాంగణంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుళు అనిల్,ఆర్.సురేష్,హెూంగార్డ్ వెంకటేశం,గ్రామ యువత,పరిసర గ్రామాల యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు




**జహీరాబాద్, అక్టోబర్ 21 (మాన వార్త):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ఘనంగా జరిపారు. కార్యక్రమంలో పోలీసు వీర జవాన్లు దేశ సేవలో చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశానుసారం జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్ అధ్వర్యంలో జహీరాబాద్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివలింగం ఆదేశాంసారం జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ పోలీసు సిబ్బంధితో కలిసి పోలీస్ అమరవీరు లకు నివాళులు అర్పించారు. జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి సిద్ది హెూటల్ వరకు హెల్మెట్ బైక్ ర్యాలి నిర్వహించారు. అందరు తప్పకుండా హెల్మెట్ దరించాలని సూచనలు చేశారు.

## పోలీస్ అమరుల త్యాగాలు వెలకట్టలేనివి: రాచకొండ సీపి

**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, అక్టోబర్ 21, మనవార్త.** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాచకొండ సీపి సుధీర్ బాబు ఐపిఎస్ అంబర్ పేట హెడ్ క్వార్టర్ లో డీసీపీలతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ, అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తీవ్రవాదుల చేతులలో అమరవీరులైన 16 మంది పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను సత్కరించి, వారి యొక్క మంచి, చెడులను తెలుసుకొని మేము ఉన్నామని బరోసా ఇచ్చారు. అంబర్పేట్ హెడ్ క్వార్టర్ లో అమరవీరుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ నుండి వందలాది పోలీస్ అధికారులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి పద్మజా ఐపీఎస్, ఎల్బీనగర్ డీసీపీ అనురాధ ఐపిఎస్, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిరా, డీసీపీ విమెన్ సేఫ్టీ ఉషా రాణి, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, డీసీపీ ట్రాఫిక్ -1 శ్రీనివాస్, డీసీపీ ట్రాఫిక్ -2 శ్రీనివాసులు, సైబర్ క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి, రోడ్ సేఫ్టీ డీసీపీ మనోహర్, డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యామ్ సుందర్, అడిషనల్ డీసీపీలు, ఏసిపి లు తదితరులు పాల్గొన్నారు.



# సిరిసేడు లో బాడీ ఫ్రీజర్ బాక్స్ వితరణ




**-షఫీ ఖాన్ ని అభినందించిన గ్రామ ప్రజలు...**

**ఇల్లందకుంట,అక్టోబర్21:** ఇల్లందకుంట మండలం సిరిసేడు ప్రజల అవసరార్థం బాడీ ఫ్రీజర్ బాక్స్ ని షఫీ ఖాన్ తన సొంత నిధులతో కొనుగోలు చేసి మంగళవారం గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ కి వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా షఫీ ఖాన్ మాట్లాడుతూ... తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామ ప్రజలకు సౌకర్యం కోసం సుమారు 61వేల రూపాయల విలువ చేసే ఫ్రీజర్ బాక్స్ ని అందజేసినట్లు తెలిపారు. ప్రజల కోరిక మేరకు భవిష్యత్ లో వైకుంఠ రథం కూడా అందించనున్నట్లు తెలిపారు. పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ... షఫీ ఖాన్ ముందుకు వచ్చి పేద ప్రజల అవసరాలను తీర్చడానికి ముందుకు వచ్చినందుకు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. మరణించిన తమ కుటుంబ సభ్యుల కోసం ఈ అవకాశాన్ని వినియోగించుకోవలని తెలిపారు.. షఫీ ని స్ఫూర్తిగా తీసుకొని గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ యువకులు షఫీ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుర్ర రమేష్, రేనుకుంట్ల కుమార్, మాజీ ఎంపిటిసి రేనుకుంట్ల చిన్న రాయుడు, మంగళంపల్లి సంపత్ కుమార్, రేనుకుంట్ల తారక్, కాంగ్రెస్ గ్రామ ఉప అధ్యక్షుడు పుట్ట రాజు, రఫీ, ఇల్లందకుంట ఆలయ కమిటీ ధర్మకర్త కురిమిండ్ల చిరంజీవి,బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, సారంగం, రామకృష్ణ, వైకుంఠం, అయిలయ్య, రమేష్, కుమార్, చింటూ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నివాళులర్పించిన పోలీసులు...



**చేగుంట అక్టోబర్ 21( మన వార్త (ప్రతినిధి)**చేగుంట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సంస్మరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు, పోలీస్ సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని అమరవీరులకు నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో శాంతిభద్రతల రక్షణ ప్రజల రక్షణలో నిధులు నిర్వహిస్తూ అసాంఘిక శక్తుల చేతుల్లో సుమారు 1090 మంది పోలీస్ డౌన్లోడ్ తమ ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం జరుగుతుంది అని తెలిపారు, పోలీసుల అమరవీరుల త్యాగాలు చీరస్మరణీయమని ప్రజల రక్షణ కోసం ఎల్లప్పుడూ పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని వారు అన్నారు.

## పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం:జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్

**వేములవాడ అక్టోబర్ 21 ( మన వార్త (ప్రతినిధి)**పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు,వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ పరామర్శ.జిల్లా పరిధిలోని చందుర్తి మండలం లింగంపెట గ్రామ శివారులో గల అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించి,అమరవీరుల కుటుంబ సభ్యులు,పోలీస్ అధికారులతో కలసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించిన ఎస్పీ అనంతరం సాయుధ పోలీసులు"శోక్ శ్రస్త్" చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు,సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన192 మంది పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని ఎస్పీ తెలిపారు.జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 08 మందికి పైగా పోలీసులు అసువులు బాసారని,వారి త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని,పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత,రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని,దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహారా కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా దేశానికి చెందిన సైనికులు హతమార్చారని, అప్పటినుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు.విధి నిర్వహణ సందర్భంగా ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్నా వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు.ఇట్టి కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థుతులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించడం జరిగింది.పోలీస్ అమరవీరుల స్మరిస్తూ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఈరోజు నుండి 31 తేదీ వరకు రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలీ,క్యాండిల్ ర్యాలీ,2k రన్,ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు,ఫోటో,వీడియో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు వెంకటేశ్వర్లు, వీరప్రసాద్, శ్రీనివాస్,మొగిలి, శ్రీనివాస్,నటేష్,ఆర్.ఐ రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ స్టార్ ప్రచారకుల జాబితా విడుదల

మొదటి పేజీ తరువాత...

వీరితో పాటు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, మహమూద్ అలీ, ప్రశాంత్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్, సబితా ఇంద్రారెడ్డి వంటి మాజీ మంత్రులు కూడా ప్రచార బృందంలో భాగమయ్యారు.ఇక ఇతర ముఖ్య నాయకులలో దాసోజు శ్రవణ్, ఎం. కృష్ణారావు, వివేకానంద్ గౌడ్, సుధీర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, పద్మా దేవేందర్ రెడ్డి, రావుల శ్రీధర్ రెడ్డి, ముఠా గోపాల్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, శంభిపూర్ రాజు, కాలేరు వెంకటేశం, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర వంటి నాయకులు ఉన్నారు. ఈ భారీ జాబితా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను బీఆర్ఎస్ ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందో తెలియజేస్తోంది.చివరిగా జాబితాలో చామకూర మల్లారెడ్డి, మదుసూధన్, కల్వకుంట్ల సంజయ్, అనిల్ జాదవ్, బండారు లక్ష్మారెడ్డి, ఎల్. రమణ, మర్రి రాజశేఖర్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, చింతా ప్రభాకర్, షకీర్ అమీర్ మొహమ్మద్, తక్కెల్లపల్లి రవీందర్ రావు, షేక్ అబ్దుల్లా సోహైల్ వంటి నాయకులకు స్థానం కల్పించారు. మొత్తం 40 మందితో కూడిన ఈ బృందం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం విస్తృతంగా ప్రచారం చేయనుంది. ఈ ఉప ఎన్నికలో విజయం సాధించడం బీఆర్ఎస్‌కు చాలా ముఖ్యమైన అంశం కాబట్టి, పార్టీ మొత్తం బలాన్ని ఈ ప్రచారానికి ఉపయోగిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

# జూబ్లీహిల్స్‌లో గెలిపిస్తే పెద్దమ్మ గుడి కట్టిస్తాం: బండి సంజయ్ హామీ

మొదటి పేజీ తరువాత...

ఒకరిపై కోపంతో మరొకరికి ఓటు వేసే బదులు, స్థిరమైన, నిజమైన అభివృద్ధిని కోరుకునే బీజేపీకి మద్దతు ఇవ్వాలని ఆయన ఓటర్లను కోరారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కయ్యాయని, ఈ రెండు పార్టీలు లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయని బండి సంజయ్ తీవ్రంగా ఆరోపించారు. ఈ రెండు ప్రధాన పార్టీల మధ్య తెరవెనుక ఒప్పందం ఉందని, దాని వల్ల ప్రజలకు ఎలాంటి మేలు జరగదని ఆయన విమర్శించారు. ఇదే సమయంలో ఎంఐఎం పార్టీని కూడా ఆయన లక్ష్యంగా చేసుకున్నారు. “జూబ్లీహిల్స్‌లో పోటీ చేసే దమ్ము ఎంఐఎంకు లేదా?” అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు స్థానికంగా ఉన్న అన్ని ప్రధాన పార్టీల మధ్య రాజకీయ ఉద్రిక్తతలను పెంచాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ఆసక్తిని రేపుతోంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇది ఒక కీలకమైన సూచికగా మారుతుండటంతో ప్రధాన పార్టీలన్నీ ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రచారం చేస్తున్నాయి. నేటితో నామినేషన్ల స్వీకరణ గడువు ముగియనుండగా, రేపటి నుంచి నామినేషన్ పత్రాల పరిశీలన జరుగుతుంది. ఉపసంహరణకు ఈ నెల 24 వరకు గడువు ఉంది.

# దీపావళి ప్రభావంతో ఢిల్లీలో ప్రమాదకర స్థాయికి చేరిన వాయు కాలుష్యం

మొదటి పేజీ తరువాత...

ఈ స్థాయి కాలుష్యం చాలా ప్రమాదకరమని, ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారికి, చిన్నారులకు ఇది మరింత హానికరం అని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. నిజానికి, ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది, అక్కడ గాలి నాణ్యత సూచీ ఏకంగా 491గా నమోదైంది. ఈ తీవ్ర కాలుష్యం ప్రభావంతో ఢిల్లీ వాసులు కళ్లు, ముక్కు, గొంతులో మంట, దురద వంటి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, వైద్య నిపుణులు ప్రజలు అత్యవసరమైతే తప్ప ఉదయం పూట ఆరుబయట తిరగవద్దని, తప్పనిసరిగా మాస్క్ ధరించాలని సూచించారు. దీపావళి సందర్భంగా కాల్చిన పటాకులు, పంటల వ్యర్థాలు దహనం చేయడమే ఈ కాలుష్యానికి ప్రధాన కారణమని పీసీబీ అధికారులు స్పష్టం చేశారు.పర్యావరణ హితమైన పటాకులు కాల్చేందుకు సుప్రీం కోర్టు అనుమతినిచ్చినప్పటికీ, టపాసులు కాల్చడానికి నిర్దేశించిన సమయాన్ని ప్రజలు పెద్దగా పట్టించుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. న్యాయస్థానం ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు, రాత్రి 8 నుంచి 10 గంటల వరకు మాత్రమే టపాసులు కాల్చాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, సోమవారం సాయంత్రం ఢిల్లీ ప్రజలు పెద్దఎత్తున పటాకులు కాల్చడంతో ఆదేశాలను ఉల్లంఘించారు. దీని కారణంగా రాత్రికి రాత్రే గాలి నాణ్యత మరింత క్షీణించింది, అనేక ప్రాంతాలు రెడ్ జోన్ పరిధిలోకి చేరాయి.ఢిల్లీలోని వివిధ ప్రాంతాలలో నమోదైన కాలుష్య గణాంకాలు పరిస్థితి తీవ్రతను సూచిస్తున్నాయి.

## బంగారం ధర రూ.3 లక్షలకు చేరుతుందా?



ఒక్క 2025 సంవత్సరంలోనే బంగారం ధరలు సుమారు 67 శాతానికి పైగా పెరిగాయి. ప్రస్తుతం అక్టోబర్ 21 నాటికి బంగారం ధర ఆల్ టై హయ్యేస్ట్ కు చేరుకుంది. 10 గ్రాముల బంగారం ధర రూ. 1,32,850 ఉంది. బంగారం ధరల్లో ఈ పెరుగుదల స్టాక్ మార్కెట్లను కూడా అధిగమించింది. ఈ పెరుగుదలను బట్టి చూస్తుంటే 2030 నాటికి బంగారం ధరలు 10 గ్రాములకు రూ. 3 లక్షలకు చేరుకుంటుందా అన్న అనుమానం కలుగుతోంది. రికార్డు స్థాయిలో. గత వందేళ్ల చరిత్రలో బంగారం ధరలు ఇంతగా పెరగడాన్ని ఎప్పుడూ చూడలేదని ఆర్థిక నిపుణుల అభిప్రాయపడుతున్నారు. కేవలం 18 నెలల్లోనే బంగారం ధరలు రెట్టింపు అవ్వడం గతంలో ఎప్పుడూ లేదని అంటున్నారు. అయితే గతంలో బంగారం ధరలు రిజర్వ్ బ్యాంకుల వల్ల పెరిగేవి. కానీ, ఇప్పుడు కేవలం ప్రైవేట్ పెట్టుబడిదారుల వల్లనే ధరల్లో ఈ మార్పు ఉన్నట్టు డేటా ప్రకారం తెలుస్తోంది. గడచిన ఏడాది కాలంలో గోల్డ్ ఈటీఎఫ్ పెట్టుబడులు రెట్టింపు అయ్యాయి. గత కొంత కాలంగా దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు, అమెరికా వడ్డీ రేట్లలో మార్పులు చోటు చేసుకోవడం వల్ల ప్రజల్లో సేఫ్ పెట్టుబడి ఆప్షన్ గా బంగారం కనిపిస్తోంది. దాంతో బంగారంలో పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఫలితంగా ధరలు పెరుగుతున్నాయి. 2030 నాటికి. ఒకప్పుడు 1980లో సామాన్య ప్రజలు వారి ఆస్తుల్లో సుమారు 8 శాతం బంగారంలో పెట్టేవారు. కానీ 2010లలో అది 2 నుంచి 3 శాతానికి తగ్గింది. అయితే ఇప్పుడు మళ్లీ పెరుగుతోంది. ఇవన్నీ బంగారం ధరలు మరింత పెరగడానికి అవకాశాలు కల్పిస్తున్నాయి. ప్రపంచంలో వాణిజ్య అస్థిరత ఇలాగే కొనసాగితే 2027 నాటికి కేంద్ర బ్యాంకుల బంగారం కొనుగోలు మళ్లీ పెరుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దాంతో 2027 నాటికి బంగారం ధర రూ. 2 లక్షలు(పది గ్రాములకు) దాటే అవకాశం ఉందని సూచిస్తున్నారు. ఒకవేళ వాణిజ్య అస్థిరత 2030 వరకూ కొనసాగితే బంగారం ధర రూ. 3 లక్షలకు చేరడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదంటున్నారు.

## సూచీలకు దివాళీ జోష్

## టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..




అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు, దేశీయంగా పండగ వాతావరణం, త్రైమాసిక ఫలితాలపై ఆశాజనకంగా ఉండడం దేశీయ సూచీల్లో జోష్ నింపాయి. సోమవారం దేశీయ సూచీలు భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. దాదాపు అన్ని రంగాలు లాభాల్లోనే కొనసాగుతున్నాయి. ముఖ్యంగా హెవీ వెయిట్ షేర్లలో కొనుగోళ్లు సూచీలను పరుగులు పెట్టిస్తున్నాయి. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కదలాడుతన్నాయి. గత శుక్రవారం ముగింపు (83, 952)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం 300 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత పైకి ఎగబాకింది. ఒక దశలో 700 పాయింట్లకు పైగా లాభపడింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 472 పాయింట్ల లాభంతో 84, 424 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 138 పాయింట్ల లాభంతో 25, 848 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో ఆర్బీఎల్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, ఏయూ స్మాల్ ఫైనాన్స్, రిలయన్స్, పాలీక్యాబ్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి . జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, హిందుస్థాన్ జింక్, ఐసీఐసీఐ బ్యాంక్, దాల్మియా భారత్, డిక్సన్ టెక్నాలజీస్ మొదలైన షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 348 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 308 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 87.83గా ఉంది.

## పండుగ సీజన్‌లో భారీగా పెరిగిన పతంజలి షేర్లు..




పండుగ సీజన్‌లో భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న కంపెనీ పతంజలి గణనీయంగా లాభపడింది. వాస్తవానికి, కంపెనీ షేర్లు 2 పెరిగాయి. ఈ పెరుగుదల కంపెనీ విలువ రూ. 1,262 కోట్లకు పెరిగింది. రాబోయే రోజుల్లో పతంజలి షేర్లు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. సంస్కరణలు, పండుగ సీజన్ ప్రారంభమైనప్పటి నుండి, కంపెనీ అమ్మకాలు పెరిగాయి.. దీని ఫలితంగా దాని షేర్లు పెరిగాయి. కంపెనీ షేర్ గణాంకాలు ఏమి చెబుతున్నాయో తెలుసుకుందాం.. పండుగ సీజన్ ప్రారంభం నాటి నుంచి. అక్టోబర్ మొదటి రోజున పండుగ సీజన్ ప్రారంభమైంది.. కంపెనీ షేర్లు పెరగడం ప్రారంభించాయి. **BSE** డేటా ప్రకారం, సెప్టెంబర్ 30న కంపెనీ షేరు ధర ?577.30గా ఉంది. ఇది అక్టోబర్ 20న ?588.90కి పెరిగింది. అంటే పండుగ సీజన్‌లో కంపెనీ షేర్లు 2 లేదా ?11.6 పెరుగుదలను చూశాయి. సోమవారం కంపెనీ షేర్లు స్థిరంగా ముగిశాయి.. 0.23 తగ్గి ?588.90 వద్ద ముగిశాయి. కంపెనీ ?592.85 వద్ద ప్రారంభమైంది.. ?593.30 ఇంట్రాడే గరిష్ట స్థాయికి చేరుకుంది. మునుపటి రోజు, కంపెనీ షేరు ధర ?590.25గా ఉంది. భారీ లాభాలను ఆర్జించిన కంపెనీ. అక్టోబర్‌లో పండుగ సీజన్ ప్రారంభమై ఇరవై రోజులు గడిచాయి. ఈ రోజుల్లో కంపెనీ వాల్యుయేషన్ కూడా పెరిగింది. సెప్టెంబర్ 30న కంపెనీ షేర్లు ముగిసినప్పుడు, దాని వాల్యుయేషన్ ?62,800.33 కోట్లు. సోమవారం ముగింపు నాటికి, దాని మార్కెట్ క్యాప్ ?64,062.21 కోట్లకు చేరుకుంది. అంటే కంపెనీ వాల్యుయేషన్ ?1,261.88 కోట్లు పెరిగింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రాబోయే రోజుల్లో కంపెనీ షేర్లు మరింత లాభాలను చూడవచ్చు.. వాల్యుయేషన్ ?70,000 కోట్లను అధిగమించవచ్చని అంచనా వేస్తున్నారు.

## ముహూరత్ ట్రేడింగ్ ఏ రోజు, ఎప్పుడు..

## పూర్తి వివరాలు మీ కోసం..




భారత స్టాక్ మార్కెట్లు ప్రతి ఏటా దీపావళి రోజున గంటపాటు ముహూరత్ ట్రేడింగ్ సెషన్‌ను నిర్వహిస్తాయి. ఈ సారి దీపావళి విషయంలో కాస్త గందరగోళం నెలకొంది. వాస్తవానికి దీపావళిని అందరూ సోమవారం జరుపుకుంటున్నారు. అయితే స్టాక్ మార్కెట్లు మాత్రం మంగళవారం దీపావళిని సెలబ్రేట్ చేసుకుంటున్నాయి. దీంతో సోమవారం మార్కెట్లు యథాతథంగా పని చేస్తాయి. దీపావళి సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం గంట పాటు ముహూరత్ ట్రేడింగ్ కోసం మార్కెట్లు ఓపెన్ అవుతాయి. మంగళవారం మధ్యాహ్నం 1:45 నుంచి 2:45 గంటల వరకు ముహూరత్ ట్రేడింగ్ జరుగుతుంది. 1:30 నుంచి 1:45 గంటల వరకు ప్రీ-ఓపెన్ ట్రేడింగ్ సెషన్ ఉంటుంది. నిజానికి గత కొన్ని సంవత్సరాలుగా దీపావళి రోజున సాయంత్రం సమయంలోనే ముహూరత్ ట్రేడింగ్ ఉంటుంది. అయితే ఈ ఏడాది మాత్రం ఆ సమయాన్ని మధ్యాహ్నానికి మార్చారు మంగళవారం సాయంత్రం సమయానికి అమావాస్య పోతుందనే కారణంతోనే ఈ ఏడాది ముహూరత్ ట్రేడింగ్ సమయాలను మార్చినట్టు నిపుణులు చెబుతున్నారు (%హ్శీఎని ఝతీనెవ్ ఎబష్ట్రబత్తీఫ్ అవెవ%). ఈ నేపథ్యంలో సోమవారం మార్కెట్లు యథాతథంగా పని చేస్తాయి. మంగళవారం గంట పాటు ముహూరత్ ట్రేడింగ్ ఉంటుంది. బుధవారం బలిపూజ కారణంగా మార్కెట్లు పూర్తిగా పని చేయవు.

## ఉప్పు ఎక్కువగా తీసుకుంటే మరణమే?



ఉప్పు షడ్రుచులలో ఒకటి. మనుషులు ఎలాంటి ఆహారం తీసుకున్నా.. అందులో లవణం లేకపోతే రుచి ఉండదు. ఉప్పు రుచిని మాత్రమే కాకుండా శరీరాన్ని అదుపులో ఉంచడానికి ఉపయోగపడుతుంది. కండరాల సంకోచం, నరాల పనితీరులో ఉపయోగపడుతుంది. ఆహారంలో ఉప్పు అవసరమైనంత వాడితేనే ఆరోగ్యంగా ఉంటారు. లేకుంటే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఉప్పును తక్కువగా తీసుకుంటే నీరసంగా ఉంటుంది. అయితే ఎక్కువగా తీసుకున్నా గుండె సంబంధిత వ్యాధులు వస్తాయి. ఆహార పదార్థాల్లో రుచికోసం ఉప్పు వాడకం బాగా పెరిగిపోయింది. దీంతో ప్రతీ ఏడాది 18.9 లక్షల మరణాలు సంభవిస్తున్నాయని World Health Organisatio (WHO) తెలిపింది. అయితే ఎంత మోతాదులో ఉప్పు తీసుకోవాలి? ఆహారంలో ఉప్పు ఎక్కువగా తినేవారికి గుండె జబ్బులు త్వరగా వస్తాయి. అధిక రక్త పోటు నుంచి మూత్రపిండాల వ్యాధి, ఎముకల నష్టం, అధిక దాహం వంటి సమస్యలు వస్తాయి. ఉప్పులో సోడియం అధికంగా ఉంటుంది. దీంతో బీపీ ఎక్కువై గుండెపోటుకు గురయ్యే అవకాశం ఉంది. ఒక్కోసారి గుండు ప్రమాదం తీవ్రమై చనిపోయే ప్రమాదం కూడా ఉంది. ఉప్పు ఎక్కువగా తీసుకుంటే శరీరంలో మూత్ర పిండాలపై కూడా ప్రభావం ఉంటుంది.అయితే ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల ప్రతీ సంవత్సరం 18.9 లక్షల మంది మరణిస్తున్నట్లు డబ్ల్యూ హెచ్ వో తెలిపింది. ప్రస్తుతం టేస్ట్ కోసం ఎక్కువగా ఉప్పును వినియోగిస్తున్నారట. అంతేకాకుండా ఫ్రైడ్ ఫుడ్, జింక్ ఫుడ్ లల్లో ఉప్పు మలినంగా మారి శరీరానికి హాని కలిగిస్తుందని తెలిపారు. ప్రాసెస్ చేసిన ఆహారంలో ఎక్కువగా ఉప్పు వినియోగమై శరీరానికి హానిని కలిగిస్తుందన్నారు. అంతేకాకుండా కూరల్లో ఉప్పు తక్కువైనప్పుడు పచ్చి ఉప్పువేయడం ప్రమాదమేనని హెచ్చరిస్తున్నారు.

## బీర్ వల్ల ప్రమాదకరమైన వ్యాధులు



మీరు ప్రతిరోజూ బీర్ తాగితే జాగ్రత్తగా ఉండండి, ఎందుకంటే అది మీ ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది. ఈరోజుల్లో బీర్ ట్రెండ్ పెరిగిపోవడంతో దాని వల్ల ఎలాంటి హాని జరుగుతుందో తెలియక ప్రజలు దాని వైపు ఆకర్షితులవుతున్నారని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.బీర్ మిమ్మల్ని కొంత సమయం పాటు ఒత్తిడి లేకుండా చేస్తుంది. కానీ దీర్ఘకాలంలో అది మీకు శారీరక, మానసిక వ్యాధులను కూడా ఇస్తుంది. మీరు కూడా బీర్‌కు బానిస అయితే దాని వల్ల కలిగే 5 తీవ్రమైన నష్టాలు ఇక్కడ తెలుసుకోండి. బీర్ లో చాలా కేలరీలు ఉంటాయి. దీన్ని రోజూ తీసుకుంటే చాలా కేలరీలు శరీరంలోకి చేరుతాయి. ఇందులో కార్బోహైడ్రేట్ అధిక పరిమాణంలో ఉంటుంది. ఇది బరువును పెంచుతుంది. ఇది కాకుండా, దీన్ని తాగడం వల్ల ఆకలి కూడా పెరుగుతుంది. బీర్ కాలేయానికి కూడా హాని కలిగిస్తుంది. ఎక్కువ కాలం ఆల్కహాల్, బీర్ తాగడం వల్ల లివర్ వాపు, ఫ్యాటీ లివర్, లివర్ సిర్రోసిస్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయి. దీనివల్ల కాలేయం కూడా దెబ్బతింటుంది. ఆల్కహాల్ బీర్ కూడా కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని పెంచుతుందని నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ అనేక అధ్యయనాల్లో చూపింది. దీని వల్ల నోరు, కాలేయం, రొమ్ము మరియు గొంతు క్యాన్సర్ వస్తుంది. సెప్టెంబరు 2021లో న్యూట్రియెంట్స్ జర్నల్‌లో ప్రచురించబడిన మరొక అధ్యయనంలో ఆల్కహాల్ తాగడం వల్ల జీర్ణవ్యవస్థ క్యాన్సర్‌ను కూడా పెంచుతుందని చెప్పబడింది.

## గుండెల్లో మంట దేనికి సంకేతం?



కొన్ని ఆరోగ్య సమస్యలు పెద్ద హానికరమైనవి కాకపోవచ్చు. కానీ వాటి లక్షణాలు మాత్రం ఏదో జరుగుతుందనే అనుమానాలు రేకెత్తిస్తాయి. ప్రాణహాని సంభవిస్తుందేమోననే భయాన్ని కలిగిస్తాయి.అలాంటి వాటిలో గుండెలో లేదా ఛాతీలో మంట ఒకటి. కానీ ఇది ఎసిడిటీవల్ల వచ్చే సాధారణ సమస్యగా నిపుణులు పేర్కొంటున్నారు. కొన్ని చిట్కాలతో తగ్గించుకోవచ్చని సూచిస్తున్నారు. అదెలాగో చూద్దాం. రాత్రిపూట పడుకున్నప్పుడు లేదా పొద్దున్న లేవగానే గుండెల్లో మంటగా అనిపించడం గుండె జబ్బు లక్షణం ఏమాత్రం కాదు. ఇది శరీరంలోని యాసిడ్ రిఫ్లెక్స్ వల్ల తలెత్తే సాధారణ సమస్య. జంక్ అండ్ స్పైసీ ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం, ఆహారం పరిమితికి మించి తినడం, రాత్రిపూట ఆలస్యంగా తినడం, ఉదయం లేట్‌గా నిద్రలేవడం వంటి అలవాట్లతో ఈ సమస్య వస్తుంది. కాబట్టి జీవన శైలిలో, ఆహారపు అలవాట్లలో సరైన మార్పులు చేసుకోవడమే దీనికి చక్కటి పరిష్కారంగా వైద్య నిపుణులు చెప్తున్నారు. అయితే సమస్య తలెత్తినప్పుడు ఇంటిలో పాటించగలిగే కొన్ని రెమెడీస్ కూడా గుండెల్లో మంటను, ఎసిడిటీ సమస్యను తగ్గిస్తాయి. ఎసిడిటీవల్ల వచ్చే గుండెల్లో మంటను తగ్గించడంలో సోంపు వాటర్ అద్భుతంగా పనిచేస్తుంది. అంతేకాకుండా ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కడుపులో ఉబ్బరాన్ని, ఇబ్బందిని తొలగిస్తుంది. ఒక టీస్పూన్ సోంపును తీసుకొని ఒక గ్లాసు నీళ్లల్లో రాత్రిపూట నానబెట్టి పొద్దున్న పరిగడుపు తాగుతూ ఉంటే లివర్‌లో పేరుకుపోయే పైత్య రసాలు తొలగిపోతాయి. దీనివల్ల యాసిడ్ రిఫ్లెక్షన్స్ తగ్గి గుండెల్లో, ఛాతీలో మంట వంటి ఇబ్బందుల నుంచి ఉపశమనం కలుగుతుంది. అధిక బరువు సమస్య కూడా దూరం అవుతుంది. పైత్య రసాలవల్ల తలెత్తే గుండె మంటలను తగ్గించడంలో అల్లం నీరు, నిమ్మకాయ అద్భుతంగా పనిచేస్తాయి. ఇవి జీర్ణక్రియ సమస్యలను నివారిస్తాయి. ఎందుకంటే వీటిలో జింజెరోల్ ఎంజైమ్ ఉంటుంది. ఇది యాసిడ్ రిఫ్లెక్స్‌ను నివారించి, జీర్ణరసాల ఉత్పత్తికి దోహదం చేస్తుంది.

## ఇంట్లో మొక్కలు వల్ల అలర్జీ వస్తాయా..?



ఈరోజుల్లో చాలా మంది తమ ఇళ్లు అందంగా కనపడటం కోసం మంచి వర్క్‌తో పాటు చెట్ల మొక్కలను, పూల మొక్కలనుపెంచుకుంటారు. మొక్కలను చూసినప్పుడు మనం రిలీఫ్ కూడా అవుతుంటాం.అయితే ఇంట్లో మనం పెంచే మొక్కలకు సంబంధించిన ఓ అధ్యయనంలో షాకింగ్ విషయాలు వెల్లడయ్యాయి. ఇంట్లో పెంచుకునే మొక్కలే మన ఆరోగ్యానికి అనేక రకాల సమస్యలు తెచ్చిపెడతాయని అధ్యయనంలో పేర్కొన్నారు. ఇంట్లో ఉండే కొన్ని మొక్కలు ఆక్సిజన్ స్థాయిని పెంచుతాయి. అయితే అవి డెంగ్యూ జ్వరం నుండి అలెర్జీలు, ఉబ్బసం వరకు ప్రతిదానికీ ప్రమాదాన్ని కలిగిస్తాయి. డెంగ్యూ జ్వరం వంటి అంటు వ్యాధుల వ్యాప్తికి అలంకార మొక్కలు కూడా కారణమని ఆరోగ్య శాఖ పేర్కొంది. ఇండోర్ పరిస్థితుల వల్ల వేసవిలో కూడా వెస్ట్ నైలు, డెంగ్యూ జ్వరం వంటి అంటు వ్యాధులు ప్రబలుతాయని ఆరోగ్య శాఖ చెబుతోంది. ఇండోర్ ప్లాంట్స్‌లో దోమలు వృద్ధి చెందుతాయి. నీరు, తేమ, ధూళి స్తబ్దత అనేక ఇతర వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. మట్టికి నీరు పెట్టడమే కాకుండా బాటిళ్లలో మొక్కలను పెంచుతున్నప్పుడు వాటిని మార్చుతూ నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కోవిడ్ తర్వాత మాత్రమే ప్రజలు ఇంటి లోపల మొక్కలు పెంచడానికి ఆసక్తి చూపడం ప్రారంభించారు. కానీ ఆకులపై ఉన్న దుమ్ము పొర గాలితో ఇంట్లోకి ఎగిరిపోతుంది. ఇది అలెర్జీ, ఆస్తమా ప్రమాదానికి కూడా కారణమవుతుంది.

## మూడురోజుల్లోనే బ్రేక్ ఈవెన్ సాధించిన 'కె ర్యాంప్'




దీపావళి పండుగ కానుకగా విడుదలైన కిరణ్ అబ్బవరం నటించిన 'కె ర్యాంప్' చిత్రం టాలీవుడ్‌లో సంచలనం సృష్టిస్తోంది. విడుదలైన మూడు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ పూర్తి చేసుకుని, రూ.17 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టినట్లు చిత్ర బృందం ప్రకటించింది. తొలిసారిగా మెగాఫోన్ పట్టిన డెబ్యూ దర్శకుడు జైన్స్ నాని తెరకెక్కించిన ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా యువత ఈ చిత్రాన్ని చూసేందుకు థియేటర్లకు భారీగా తరలివస్తున్నారు. విజయంపై సోషల్ మీడియాలో కిరణ్ అబ్బవరం అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ విజయాన్ని పండుగలా జరుపుకుంటున్నారు. ఈ చిత్రంలో యుక్తి తరేజా కథానాయికగా నటించగా, రాజేష్ దండా నిర్మాణం వహించారు. సాయి కుమార్, నరేష్ ముఖ్య పాత్రల్లో కనిపించారు. కథ విషయానికి వస్తే కుమార్ (కిరణ్ అబ్బవరం) సంపన్న కుటుంబంలో పుట్టిన యువకుడు. తండ్రి కృష్ణ (సాయి కుమార్) అతనికి కావలసిన ప్రతిదీ సమకూరుస్తాడు. కానీ కుమార్ నిర్లక్ష్య జీవితం గడుపుతాడు. అతన్ని సరిదిద్దేందుకు కేరళలోని ఓ కాలేజ్‌లో చేర్పిస్తారు. అక్కడ మెర్సీ జాయ్ (యుక్తి తరేజా)ని చూసి ప్రేమలో పడతాడు. అయితే మెర్సీకి ఉన్న మానసిక సమస్య కారణంగా ఈ ప్రేమకథ ఎలాంటి మలుపు తిరిగిందన్నదే కథ యొక్క ఆసక్తికర అంశం.

## ఆటపట్టు మాయాజాలం బంగ్లా సెమీస్ ఆశలు భగ్నం!



మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో శ్రీలంక సంచలన విజయాన్ని నమోదు చేసింది. సోమవారం బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక ఏడు పరుగుల తేడాతో గెలిచి టోర్నీలో తొలి విజయాన్ని సాధించింది. ఈ విజయంతో సెమీస్ ఆశలను సజీవంగా ఉంచుకోగా, బంగ్లాదేశ్ రేసు నుంచి తప్పుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక 48.4 ఓవర్లలో 202 పరుగులకు ఆలౌటైంది. హసిని పెరెరా (85) అద్భుత ఇన్నింగ్స్ ఆడగా, కెప్టెన్ చమరి ఆటపట్టు (46) విలువైన పరుగులు అందించింది. బంగ్లాదేశ్ బౌలర్లలో షోర్నా అక్తెర్ మూడు వికెట్లు తీయగా, రబెయా ఖాన్ రెండు వికెట్లు పడగొట్టింది. ప్రత్యుత్తరంగా బంగ్లాదేశ్ 50 ఓవర్లలో 9 వికెట్లకు 195 పరుగులు మాత్రమే చేసింది. షర్మిన్ అక్తర్ (64 నాటౌట్), నిగర్ సుల్తానా (77) చక్కగా ఆడినా, విజయం అందుకోలేకపోయారు. చివరి ఓవర్‌లో బంగ్లా జట్టు విజయానికి కేవలం 9 పరుగులు అవసరం కాగా, కెప్టెన్ ఆటపట్టు మ్యాజిక్ బౌలింగ్ ప్రదర్శించి మ్యాచ్ దిశను పూర్తిగా మార్చేసింది. ఆమె నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీసి సంచలనాన్ని సృష్టించింది. రబెయా ఖాన్, నహిదా అక్తెర్, నిగర్ సుల్తానా, మరుఫా అక్తెర్ వరుసగా ఔటవడంతో బంగ్లా పరాభవాన్ని చవిచూసింది. ఇందులో నహిదా రనౌట్ కాగా, మిగతా ముగ్గురు ఎల్బీ, క్యాచ్‌ల రూపంలో వెనుదిరిగారు. ఈ గెలుపుతో శ్రీలంక 6 మ్యాచ్‌లలో ఒక విజయం, రెండు రద్దు మ్యాచులతో 4 పాయింట్లు సాధించి 6వ స్థానంలో నిలిచింది. పాకిస్తాన్‌పై ఆఖరి మ్యాచ్ గెలిస్తే, భారత్, న్యూజిలాండ్ ఫలితాలపై ఆధారపడి సెమీస్ చేరే అవకాశం ఉంది. మరోవైపు బంగ్లాదేశ్ 5 పరాజయాలతో టోర్నీ నుంచి తప్పుకుంది.

## దీపావళి వేళ బాబర్ అజమ్ మరోసారి తుస్సుమన్నాడు



పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ అజమ్ ప్రస్తుతం గడ్డుకాలంలో ఉన్నారు. దీపావళి పండగ సందర్భంగా సౌతాఫ్రికాతో రావల్పిండిలో జరిగిన రెండో టెస్ట్‌లో తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 16 పరుగులకే పెవిలియన్ చేరారు. అంతర్జాతీయ క్రికెట్‌లో రెండు సంవత్సరాలుగా బాబర్ సెంచరీ చేయకపోవడం, వరుస విఫలతలు తన అభిమానులను కూడా విసుగెత్తించారు. 2023 ఆగస్ట్ 30న పసికూన పై వన్డే సెంచరీ చేసిన తర్వాత బాబర్ 73 అంతర్జాతీయ ఇన్నింగ్స్‌లు ఆడారు. వీటిలో ఒక్కసారూ మూడు అంకెల మార్కును తాకలేక, మధ్యలో కొన్ని హాఫ్ సెంచరీలతో పరిమితం అయ్యారు. ఈ వరుస విఫలతల కారణంగా ఆల్-ఫార్మాట్ కెప్టెన్సీని కోల్పోయిన బాబర్, ప్రస్తుతం జట్టులో తన స్థానాన్ని కూడా సవాలుగా ఎదుర్కొంటున్నారు. అందులో ఆశ్చర్యం ఏమిటంటే, రెండు సంవత్సరాలుగా ఫామ్ కోల్పోయిన బాబర్‌ను పాక్ ఫ్యాన్స్ కొందరు విరాట్ కోహ్లీతో పోల్చి, అతడు మెరుగైన బ్యాటర్ అని చెప్పడంలో ఎలాంటి జిగురు చూపుతున్నారు. ప్రస్తుతం సౌతాఫ్రికా పాక్‌లో రెండు టెస్ట్‌లు, మూడు టీ20లు, మూడు వన్డే సిరీస్‌ల కోసం పర్యటిస్తుంది. తొలి టెస్ట్‌లో సౌతాఫ్రికా 93 పరుగుల తేడాతో విజయం సాధించింది. బాబర్ వరుస రెండు ఇన్నింగ్స్‌లలో (23, 42) విఫలమయ్యాడు. రెండో టెస్ట్‌లో సోమవారం (అక్టోబర్ 20) ప్రారంభమైన మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్తాన్ తొలుత బ్యాటింగ్ చేసింది. కేశవ్ మహారాజ్ బౌలింగ్‌లో బాబర్ కేవలం 16 పరుగులకే ఔటయ్యాడు. ఈ విధంగా 73 ఇన్నింగ్స్‌లలో వరుస విఫలతలను ఎదుర్కొంటున్న బాబర్‌ను ప్రపంచ క్రికెట్ అభిమానులు ఆశ్చర్యంగా, కొంత విస్మయంగా చూస్తున్నారు. పాక్ క్రికెట్ బోర్డు ఈ పరిస్థితిని సమర్థంగా నిర్వర్తించకపోతే, అభిమానులు తీవ్ర విమర్శలు చేయవచ్చు.

## సమంత - రాజ్ నిడిమోరు దీపావళి ఫోటోలు వైరల్





టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటుంది. తన ఫోటోలు, వీడియోలతో అభిమానులను ఆకట్టుకుంటూ ఉంటుంది. తాజాగా రూమర్ బాయ్‌ఫ్రెండ్ రాజ్ నిడిమోరుతో కలిసి దీపావళి సెలబ్రేట్ చేసిన ఫోటోలను సమంత తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఆ ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతూ, వారి రిలేషన్‌పై మరోసారి చర్చ మొదలైంది. ఇటీవల సమంత, రాజ్ నిడిమోరు తరచుగా కలిసి కనిపిస్తున్న విషయం తెలిసిందే. ఆలయ దర్శనాలు, ఈవెంట్లు, ఫంక్షన్లలో ఇద్దరూ పక్కపక్కన కనిపించడం అభిమానుల్లో ఆసక్తిని రేపుతోంది. ఇప్పుడు దీపావళి సందర్భంగా ఒకే ఫ్రేమ్‌లో దర్శనమివ్వడంతో, "ఇద్దరి మధ్య ప్రేమ బలపడిందా?", "త్వరలో పెళ్లి ఉందా?" అనే ఊహాగానాలు మొదలయ్యాయి. సమంత అయితే ఈ వార్తలపై ఎలాంటి స్పందన ఇవ్వలేదు. తాను కెరీర్‌పై దృష్టి పెట్టానని, వ్యక్తిగత విషయాలపై మాట్లాడదల్చుకోలేదని ఇటీవల ఇంటర్వ్యూలో తెలిపింది. సమంత తన అందం, అభినయం, నటనతో కోట్లాది అభిమానులను సంపాదించింది. 'ఏమాయ చేశావే'తో తెరంగేట్రం చేసిన ఆమె, వరుసగా విజయాలు సాధించి అగ్రనాయికగా నిలిచింది. వ్యక్తిగత జీవితంలో సవాళ్లు ఎదుర్కొన్న తర్వాత కూడా మళ్లీ ఫుల్ ఎనర్జీతో కెరీర్‌లో బిజీ అయింది. ప్రస్తుతం ఆమె పలు ప్రాజెక్టులతో పాటు ఓ వెబ్‌సిరీస్‌లోనూ నటిస్తోంది. ఇక రాజ్ నిడిమోరు ప్రొడ్యూసర్, దర్శకుడిగా 'ది ఫ్యామిలీ మాన్'లి వంటి హిట్ ప్రాజెక్టులతో గుర్తింపు తెచ్చుకున్నాడు. సమంత - రాజ్ కాంబినేషన్‌లో దీపావళి ఫోటోలు నెట్టింట చక్కర్లు కొడుతుండగా, అభిమానులు మాత్రం "ఇద్దరూ క్యూట్ కపుల్" అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## ట్రోఫీ వివాదం బీసీసీఐ పాక్ చీఫ్ నఖ్వీకి గట్టి వార్నింగ్





భారత జట్టు ఆసియా కప్‌లో ఘన విజయం సాధించినప్పటికీ, విరోధక పాక్షిక చర్యల కారణంగా భారత్‌కు సంబంధించిన ట్రోఫీ ఇంకా అందకపోవడం ప్రపంచంలో పెద్ద చర్చకు కారణమైంది. భారత్‌కే చెందాల్సిన ఆసియా కప్ ట్రోఫీ దుబాయ్‌లోని ఏసీసీ కార్యాలయంలో లాక్ చేయబడి, ఏసీసీ చీఫ్ మరియు పాక్ మంత్రి మోసిన్ నఖ్వీ చేతుల్లో నిలిచిన విషయం బీసీసీఐ అధికారులను తీవ్రంగా ఆగ్రహపరచింది. ఈ నేపథ్యంలో బీసీసీఐ, నఖ్వీకి గట్టి హెచ్చరికతో ఈమెయిల్ పంపింది. ట్రోఫీను వెంటనే అప్పగించకపోతే, అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ వద్ద ఫిర్యాదు చేస్తామని స్పష్టంగా తెలిపింది. బీసీసీఐ సెక్రెటరీ దేవజిత్ సైకియా మీడియాకు ఇచ్చిన వివరాల ప్రకారం, నఖ్వీ నుండి ప్రత్యుత్తరాన్ని ఎదురు చూస్తున్నామని, ఈ వ్యవహారంపై క్రమపద్ధతిలో చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వివాదం మొదలైన సందర్భం ఇలా. ఆసియా కప్ మ్యాచ్ ముగిసిన తర్వాత, భారత్ ఘన విజయం సాధించినప్పటికీ, నఖ్వీ ట్రోఫీని టీమ్ ఇండియా తీసుకురావడానికి అనుమతించక, దాన్ని కార్యాలయంలో దాచివేయమని, తన అనుమతి లేకుండా ఎవరికి ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ట్రోఫీ, మెడల్స్ వంటి విజేతలకు చెందిన ప్రతిభాగాలను నఖ్వీ తన నియంత్రణలో ఉంచారని, బీసీసీఐ దీనిని పూర్తిగా అంగీకరించలేదని వివరించారు. సెప్టెంబర్ 30న జరిగిన ఏసీసీ సమావేశంలో బీసీసీఐ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మ్యాచ్ ముగిసిన వెంటనే ట్రోఫీను భారత కెప్టెన్‌కు అప్పగించాల్సిన పరిస్థితిలో, తిరిగి దుబాయ్‌కు వెళ్లి తీసుకురావాల్సి వస్తుందన్న ఆ ఆదేశం అర్థరహితమని బీసీసీఐ స్పష్టం చేసింది. నఖ్వీ కొన్ని క్షమాపణలు చెప్పినప్పటికీ, తన చర్యలకు కట్టుబడి ఉంటానని వెల్లడించారు. అయితే, బీసీసీఐ వార్నింగ్ ప్రకారం, ట్రోఫీ సమయం లోపు అప్పగించకపోతే, కు ఫిర్యాదు తప్పనిసరిగా జరుగుతుంది. ఇది కేవలం ప్రస్తుత వ్యవహారం మాత్రమే కాదు, అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ గౌరవాన్ని రక్షించడానికి బీసీసీఐ తీసుకున్న కఠిన నిర్ణయంగా కూడా భావించవచ్చు. ఈ వివాదం నఖ్వీ, బీసీసీఐ మధ్య కొనసాగుతున్న చురుకైన డిబేట్‌గా ప్రపంచంలో నిలుస్తోంది.

## అడిలైడ్‌లో రోహిత్, కోహ్లీకి ఘన స్వాగతం ఫన్నీ వీడియో వైరల్




దాదాపు ఏడు నెలల విరామం తర్వాత టీమిండియా దిగ్గజ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ మళ్లీ మైదానానికి అడుగుపెట్టారు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న వన్డే సిరీస్‌లో పాల్గొంటున్న ఈ ఇద్దరు స్టార్ ప్లేయర్లు, అయితే, పెర్త్‌లో జరిగిన తొలి వన్డేలో ఇరువురు దారుణంగా విఫలమయ్యారు. దీనివల్ల సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. రెండో వన్డే గురువారం అడిలైడ్‌లో జరగనున్నది. గెలిస్తే, గిల్ సేన సిరీస్‌పై ఆశలను సజీవంగా ఉంచగలదు. ఈ నేపథ్యంలో టీమిండియా ఆటగాళ్లు ప్రాక్టీస్ కోసం అడిలైడ్ చేరారు. విమానాశ్రయంలో అభిమానులు ఘన స్వాగతం పలికారు. కోహ్లీ, రోహిత్‌లతో ఫోటోలు, వీడియోలు తీసుకునేందుకు అభిమానులు గాల్లోకి ఎగబడ్డారు. ఆటోగ్రాఫ్‌లు, ఫోటోషూట్‌లలో పాల్గొంటూ, ఆటగాళ్లు బస్సు వరకు అభిమానుల ప్రీతి పొందారు. రోహిత్ బస్సులో కూర్చున్న తర్వాత కూడా అభిమానులు, జర్నలిస్టులు అతడిని ఫోటోలు, వీడియోలు కోసం ఆవిరి చేశారు. దీంతో రోహిత్ ఫన్నీ ప్రవర్తనతో చూసి, చేయి చూపుతూ "బస్సు లోపలికి రావాలి" అని నవ్వుతూ సూచించాడు. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గత రెండు అడిలైడ్ వన్డేల్లో భారత్ ఆస్ట్రేలియాను ఓడించడం గుర్తు చేసుకుంటూ, అభిమానులు ఈ సారి కూడా విజయాన్ని ఆశిస్తున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882**,Email:Mana vaartha tg. Daily@gmail.com